



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 25 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంకగాంధీ

నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంకగాంధీ..

నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌తో కలిసి రోడ్‌షో

ప్రియాంక ప్రత్యర్థులుగా నవ్య హరిదాస్, సత్యన్ మొకెరి



2

## ఐదేళ్ల తర్వాత మోదీ-జిన్‌పింగ్ భేటీ..

ఇద్దరు నేతల మధ్య కీలక చర్చలు!

ఇరువురి మధ్య సరిహద్దు వివాదంతోపాటు పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం

గతంలో 11 అక్టోబర్ 2019న ప్రధాని మోదీ, జిన్‌పింగ్‌ల సమావేశం



ఆ పథకంతో దేశంలో అభివృద్ధి పరుగులు..

## మౌలిక వసతులకు ప్రాధాన్యం

మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్లానింగ్, అమలు విషయంలో శాఖల మధ్య సమన్వయం

రైల్వేలు, రోడ్డు మార్గాలు తదితర 16 రంగాలకు చెందిన అభివృద్ధి ప్రాజెక్టులను ఒక డిజిటల్ ప్లాట్ ఫాంపైకి




2




## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

- నోటీసుతోనే జవాబిస్తానన్న సంజయ్
- వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని నోటీసుల్లో కేటీఆర్
- తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- రాజకీయంగా ఎదుర్కోలేక లీగల్ నోటీసులా..? విమర్శలకు నోటీసులే సమాధానమా..
- నేను కూడా నోటీసులు పంపుతా.. కాచుకో. నన్ను అవమానిస్తూ మాట్లాడితే బదులిచ్చా. మాటకు మాట.. నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా

# మొదలుపెట్టిన ప్రియాంక గాంధీ...

## రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు

- హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల తర్వాత దేశంలో మరో అత్యంత ఆసక్తికరమైన పోరు
- రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వయనాడ్ లోక్ సభ నియోజకవర్గానికి నవంబర్ 13న ఉప ఎన్నిక
- వయనాడ్ అవసరాల కోసం ఉద్వేగభరితమైన ఛాంపియన్ గా, పార్లమెంట్ లో శక్తివంతమైన వాయిస్ గా ప్రియాంక ఎదుగుతారు



వివరాలు 2లో..

ఢిల్లీ: హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల తర్వాత దేశంలో మరో అత్యంత ఆసక్తికరమైన పోరు జరగబోతోంది. ఇందులో భాగంగా... రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వయనాడ్ లోక్ సభ నియోజకవర్గానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ వేశారు. మంగళవారం సాయంత్రం కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా... తన తల్లి సోనియా గాంధీతో కలిసి బుధవారం వయనాడ్ లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఉన్నారు.




## కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్

సమంత, నాగచైతన్య నావల్లే విడిపోయారంటూ సురేఖ అసహ్యంగా మాట్లాడారు: కోర్టులో కేటీఆర్ సుదీర్ఘ వాంగ్మూలం


ఫోన్ ట్యాపింగ్ చేశానని, డ్రగ్స్ తీసుకున్నానంటూ ఆరోపించారన్న కేటీఆర్

ఆమె చేసిన వ్యాఖ్యలు చెప్పాలంటే ఇబ్బందికరంగా ఉన్నాయన్న కేటీఆర్

బాధ్యత గల పదవిలో ఉండి తన పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్

## తీరం దాటనున్న దానా తుఫాన్..

# 120 కి.మీ వేగంతో గాలులు



దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాన్ పెను బీభత్సం సృష్టించనుంది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆయా రాష్ట్రాలను అలర్ట్ చేసింది. ప్రాముఖ్యంగా పశ్చిమబెంగాల్, ఒడిశాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం ఇది పారాదీప్‌కు ఆగ్నేయంగా 460 కి.మీ, ధమ్రాకు 490 కి.మీ, సాగర్ ద్వీపానికి 540 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గురువారం (అక్టోబర్ 24) తెల్లవారుజామున ఒడిశా, బెంగాల్ తీరం దాటే అవకాశం ఉంది. ఇక అక్టోబర్ 25న తీవ్ర తుఫానుగా మారి తీవ్ర అలజడి సృష్టించనుంది. ఇక తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 110 కి.మీ నుంచి 120 కి.మీ వేగంతో ఉండనుందని ఐఎండీ తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బెంగాల్, ఒడిశా ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంకోవైపు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. రాష్ట్ర స్థాయి అధికారులు కూడా సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే తుఫాన్ కారణంగా రైల్వేశాఖ అప్రమత్తం అయింది. ముందు జాగ్రత్తగా రైలు సర్వీసులను నిలిపివేసింది. ఈనెల 25 వరకు ట్రైన్ సర్వీసులు ఉండబోవని ఈస్ట్ కోస్ట్ రైల్వే తెలిపింది.



వివరాలు 2లో..

## ఆస్తుల వివాదం.. తల్లి, చెల్లిపై పిటిషన్ వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్

తల్లి విజయమ్మ, చెల్లి వైఎస్ షర్మిలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు

సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ షేర్ల వివాదంపై క్లాసిక్ రియాల్టీ ప్రైవేటు లిమిటెడ్, వైఎస్ జగన్, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఐదు పిటిషన్లు దాఖలు

ఆ బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం


## ప్రకటించిన సీఎం చంద్రబాబు..

- పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన విద్యార్థిని తల్లితో సీఎం చంద్రబాబు స్వయంగా ఫోన్ లో
- నిందితుడిని అరెస్ట్ చేశారు.. అతడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం
- బాలిక తల్లికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశం



వివరాలు 2లో..

అమరావతి: వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ లో పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని కుటుంబాన్ని సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఆమె కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. బాధిత కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పెట్రోల్ దాడికి గురై మృతి చెందిన విద్యార్థిని తల్లితో సీఎం చంద్రబాబు స్వయంగా ఫోన్ లో మాట్లాడారు. మీ కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేశారని తెలిపిన సీఎం చంద్రబాబు.. అతడికి కఠిన శిక్ష పడేలా




# ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు..

శారదా పీఠానికి ఇచ్చిన భూమి వెనక్కి: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలివే

చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ

గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో ఖాతాల్లో నగదు జమ

శారదా పీఠానికి ఇచ్చిన 15 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం

## రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు..

# రెడ్‌బుక్ పాలన సాగుతోంది

- సహానా కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- పార్టీ తరపున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామన్న మాజీ సీఎం
- ఆమె మృతికి కారణమైన నవీన్ టీడీపీకి చెందిన వాడన్న వైసీపీ అధినేత
- రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని వ్యాఖ్య
- ఆడవాళ్లకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన



వివరాలు 2లో..

అమరావతి: గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి సహానా.. రౌడీషీటర్ నవీన్ దాడిలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. గుంటూరు జీజీహెచ్‌లో ఉన్న ఆమె మృతదేహాన్ని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ తరఫున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో ఇప్పటివరకు వివిధ ఘటనలలో చనిపోయిన ఆరుగురు ఆడపిల్లల కుటుంబాలకు వైసీపీ తరఫున రూ.10లక్షలు ఆర్థిక సాయం ఇస్తామన్నారు. అనంతరం జగన్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దారుణపరిస్థితులు ఉన్నాయని, రెడ్‌బుక్ పాలన సాగుతుందని విమర్శించారు. సహానా మృతదేహాన్ని పరిశీలించిన తనకు ఆమె శరీరంపై కమిలిన గాయాలు కనిపించాయన్నారు. ఆమెపై అఘాయిత్యానికి పాల్పడి, ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోయారని ఆరోపించారు. ఆమె మృతికి కారణమైన




## మొన్న బుడమేరు.. నేడు పండమేరు..

- అతలాకుతలం చేసిన వాగులు
- విజయవాడలో కురిసిన భారీ వర్షాలతో ఒకవైపు కృష్ణమ్మ.. మరోవైపు బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది
- అనంతపురంలో కూడా తాజాగా కురిసిన భారీ వర్షాలతో పండమేరు వాగు శివారు కాలనీలపై విరుచుకుపడింది
- పండమేరు వాగు పరివాహక ప్రాంతంలోని పలు కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో భారీగా ఆస్తి నష్టం

# తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంకగాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల రణరంగంలోకి దూకారు. కేరళలోని వయనాడ్‌కు జరగనున్న ఉప ఎన్నికల బరిలోకి దిగిన ఆమె మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌గాంధీతో కలిసి ప్రియాంక రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్టీ సీనియర్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నేతలను కలిసేందుకు ప్రియాంక నిన్ననే వయనాడ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ వయనాడ్ ప్రజలకు తన మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని పేర్కొన్నారు. తన సోదరి ప్రియాంకగాంధీని మించిన ప్రతినిధి ఎవరూ ఉండరని కితాబిచ్చారు. ఈ ఎన్నికల్లో ఆమె విజయం సాధిస్తుందని, పార్లమెంట్‌లో వయనాడ్ నుంచి శక్తిమంతమైన గొంతు అవసరమని పేర్కొన్నారు. ప్రియాంకపై బీజేపీ నాయకురాలు నవ్య హరిదాస్, సీపీఐ సీనియర్ నేత సత్యన్ మోకెరి పోటీ పడుతున్నారు. నవంబర్ 13న ఎన్నికలు జరగనుండగా 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# ఐదేళ్ల తర్వాత మోదీ-జిన్‌పింగ్ భేటీ..

ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటనలో ఉన్నారు.(అక్టోబర్ 23) కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని ప్రసంగించారు. బ్రిక్స్ సమావేశం అనంతరం ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో సమావేమయ్యారు. ఇద్దర మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఐదేళ్ల తర్వాత మోదీ, జిన్‌పింగ్ మధ్య చర్చలు జరుగుతుండటం విశేషం. ఇరువురి మధ్య సరిహద్దు వివాదంతోపాటు పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. గతంలో 11 అక్టోబర్ 2019న ప్రధాని మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. ఆ తర్వాత తాజాగా రష్యాలో బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జీ జిన్‌పింగ్ తమ మొదటి ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేప్సాంగ్ మైదాన ప్రాంతం, డెమ్‌చోక్ ప్రాంతంలో ఒకరికొకరు పెట్రోలింగ్ హక్కులను పునరుద్ధరించుకోవడానికి భారత్ - చైనాలు అంగీకరించిన తర్వాత ఈ సమావేశం జరిగింది. తూర్పు లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి సంఘర్షణను పరిష్కరించడానికి ప్రయత్నాలను ఇది ప్రతిబింబిస్తుంది. తూర్పు లడఖ్‌లో చైనా చొరబాటు ఎల్ఏసీ వెంట సైనిక ప్రతిష్టంభనకు దారితీసే కొన్ని నెలల ముందు, అక్టోబర్ 2019లో మహాబలిపురంలో జరిగిన అనధికారిక శిఖరాగ్ర సమావేశంలో ఇద్దరు నాయకులు కలుసుకున్నారు. 2022 బాలిలో, 2023 జోహన్నెస్‌బర్గ్‌లో కొన్ని సమావేశాలు జరిగినప్పటికీ, బుధవారం నాటి సమావేశం సరైన ద్వైపాక్షిక సమావేశంగా భావిస్తున్నారు. అయితే, నాలుగేళ్లుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు ముగింపు పలకడంలో ప్రధాని మోదీ, జీ జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన భేటీ పెద్ద విజయమని నిపుణులు భావిస్తున్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో మోదీ, జిన్‌పింగ్‌లు 18 సార్లు భేటీ అయ్యారు. మోదీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగిన సందర్భాలు ఇవి. జిన్‌పింగ్ 18 సెప్టెంబర్ 2014న భారతదేశానికి వచ్చారు. ఆ తర్వాత ప్రధాని మోదీ 2015 మే 14న చైనా వెళ్లారు. జీ20 శిఖరాగ్ర సమావేశం 4-5 సెప్టెంబర్ 2016లో చైనాలో జరిగింది. ఇందులోనే ఇద్దరూ కలిశారు. దీని తర్వాత, 2017 జూన్ 8-9 తేదీలలో సమావేశంలో ఇద్దరు నేతల మధ్య సమావేశం జరిగింది. ఆ తర్వాత 2018 ఏప్రిల్ 26న చైనాలోని వుహాన్‌లో, 2019 అక్టోబర్ 11న మహాబలిపురంలో ఇరువురు నేతలు సమావేశమయ్యారు.

### ఆ పథకంతో దేశంలో అభివృద్ధి పరుగులు..

# మౌలిక వసతులకు ప్రాధాన్యం

ఢిల్లీ: గతేడాది అక్టోబర్‌లో అమలు చేసిన ఈ పథకం ద్వారా ఇన్ ఫ్రా ప్రాజెక్టులను సక్రమంగా అమలు పరిచి, లాజిస్టిక్ ఖర్చులను తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీని ద్వారా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్లానింగ్, అమలు విషయంలో శాఖల మధ్య సమన్వయం కలుగుతుంది. రైల్వేలు, రోడ్డు మార్గాలు తదితర 16 రంగాలకు చెందిన అభివద్ధి ప్రాజెక్టులను ఒక డిజిటల్ ప్లాట్ ఫాంపైకి తీసుకువచ్చింది. ప్రధాన మంత్రి గతి శక్తి పథకం ద్వారా అనేక కీలక మైన రంగాలలో విజయాలకు అడుగులు పడ్డాయి. దీని ద్వారా ఇప్పటి వరకూ 180 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన 208 ప్రధాన మౌలిక సదుపాయాలను ప్రాజెక్టులను అంచనా వేశారు. 156 కీలకమైన మౌలిక సదుపాయాల అంతరాయాలను గుర్తించి, సరిదిద్దటానికి చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఉక్కు, ఎరువులు, ఆహారం పంపిణీ తదితర వాటికి సంబంధించి అనేక ముఖ్యమైన నిర్ణయాలు వెలువడ్డాయి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 8,891 కిలోమీటర్ల కొత్త రోడ్లకు ప్రణాళిక రూపొందించింది. రైల్వే మంత్రిత్వ శాఖ 27 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ కొత్త లైన్లను ఏర్పాటు చేయాలని మ్యాప్ ను సిద్ధం చేసింది. గుజరాత్ లో 300 కిలోమీటర్ల తీర ప్రాంత కారిడార్ రూపకల్పనకు గతిశక్తి ప్లాన్ సాయపడింది. ముఖ్యంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) అనుమతుల సంఖ్యను 28 నుంచి 13కి తగ్గాయి. పీఎం గతి శక్తి పథకం ద్వారా మౌలిక సదుపాయ్ఆల పెట్టుబడులలో మంచి పెరుగుదల కనిపించింది. రాబోయే ఐదేళ్లలో పెట్టుబడుల సమ్మేళనం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) 15.3 శాతం పెరగనుంది. అలాగే సంచిత వ్యయం 1.45 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ఈ పెట్టుబడులన్నీ ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదుగుదలకు దోహదపడతాయి. పీఎం గతిశక్తి ద్వారా జియో స్పెషియల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్), డేటా అనలిటిక్స్ వంటి టెక్నాలజీని ఏకకరణ చేసి మౌలిక సదుపాయాల ప్రణాళికలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. భూమి, అడవులు, జాతీయ రహదారులు, పట్టణ కేంద్రాలు తదితర వాటిని టెక్నాలజీ కవర్ చేస్తుంది. తద్వారా ప్రాజెక్టుల ఆమోదం వేగవంతమవుతోంది. గతిశక్తి కి సంబంధించిన డిజిటల్ ఫ్రేమ్ వర్క్ తో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సామర్థ్యాన్ని, పారదర్శక పెరిగింది. వ్యాపార సంస్థల లాజిస్టిక్ ఖర్చులను తగ్గించుకోవడానికి సాయపడింది. దేశంలోని మౌలిక సదుపాయాల రంగానికి గతి శక్తి పథకం గేమ్ చేంజర్ అని చెప్పవచ్చు. ఇంటిగ్రేటెడ్, మల్టీ మోడల్ కనెక్టివిటీ పెంచడం, క్రాస్ సెక్టార్ సహకారం పెంపొందించడం, లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడానికి ఎంతో ఉపయోగపడుతోంది. తద్వారా దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోంది.

# మొన్న బుడమేరు.. నేడు పండమేరు..


అమరావతి: నెలరోజుల క్రితం విజయవాడలో కురిసిన భారీ వర్షాలతో ఓవైపు కృష్ణమ్మ.. మరోవైపు బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రధానంగా బుడమేరు విజయవాడను ముంచెత్తింది. పలు కాలనీలు, వందల సంఖ్యలో ఇళ్ళు నీట మునిగి అనేక మంది నిరాశ్రయులయ్యారు. సరిగ్గా అలాగే ఇటు అనంతపురంలో కూడా తాజాగా కురిసిన భారీ వర్షాలతో పండమేరు వాగు శివారు కాలనీలపై విరుచుకుపడింది. భారీ వర్షాలతో కనగానపల్లి చెరువు గండి పడడంతో పండమేరు వాగు ఉధృతంగా ప్రవహించి పలు కాలనీలను ముంచెత్తింది. తెల్లవారుజామున పండమేరు వాగు కాలనీలను ముంచెత్తడంతో. ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లే సమయం కూడా లేకుండా పోయింది. దీంతో ప్రజలు ఇళ్లపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకోవాల్సి వచ్చింది. పండమేరు వాగు వరద ఉధృతికి బైక్లు, ఆటోలు కొట్టుకుపోయాయి. పండమేరు వాగు పరివాహక ప్రాంతంలోని పలు కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. పండమేరు వాగు ఎంత అకస్మాత్తుగా ఉధృతంగా ప్రవహించి కాలనీలను ముంచేత్తిందో.. అంతే త్వరగా వరద ఉధృతి కూడా తగ్గింది. అయితే ఇళ్లలోకి వచ్చిన వరద నీటితో పాటు ఇళ్ళన్నీ బురదమయం అయ్యాయి. విజయవాడలో కాలనీలను బుడమేరు ముంచెత్తితే.. అనంతపురం శివారులో ఉన్న కాలనీలపై పండమేరు విరుచుకుపడింది.

### కొండా సురేఖ వ్యాఖ్యలతో

## నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ తనపై చేసిన వ్యాఖ్యలు అసహ్యంగా ఉన్నాయని, వివరంగా ఆమె అన్న మాటలు చెప్పమంటే చెబుతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. సమంత, నాగచైతన్య తన వల్లే విడిపోయారని తీవ్ర ఆరోపణలు చేశారని వెల్లడించారు. కొండా సురేఖపై పరువునష్టం దావాకు సంబంధించి ఈరోజు కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. మంత్రి కొండా సురేఖ ఏం వ్యాఖ్యలు చేశారని కోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఫిర్యాదులో అన్ని విషయాలు ఉన్నాయని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దానినే ప్రామాణికంగా తీసుకోమంటారా? లేక మళ్లీ స్టేట్‌మెంట్ ఇస్తారా? అని కోర్టు ప్రశ్నించింది. కొండా సురేఖ తనపై చేసిన వ్యాఖ్యలు అసహ్యంగా ఉన్నాయన్నారు. వివరంగా చెప్పడానికి సిద్ధమే అన్నారు. ఈ సందర్భంగా సురేఖ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కొన్నింటిని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చేశానని, తాను డ్రగ్స్ తీసుకుంటానని ఆరోపణలు చేసినట్లు చెప్పారు. ఇతరులు డ్రగ్స్ తీసుకునేలా తాను ప్రేరేపించినట్లు చెప్పారన్నారు. తన వల్లే కొన్ని పెళ్లిళ్లు బ్రేక్ అయినట్లుగా కూడా వ్యాఖ్యలు చేశారన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు చదవాలంటేనే ఇబ్బందికరంగా ఉందని కేటీఆర్ కోర్టుకు తెలిపారు. ఫిర్యాదులోని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరారు. నోటితో అన్నీ చెప్పలేని విధంగా ఉన్నాయన్నారు. బాధ్యత గల పదవిలో ఉండి తన పరువుకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేశారన్నారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్ తనకు పద్దెనిమిదేళ్లుగా తెలుసునని... కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు తనకు ఫోన్ చేసి చెప్పారని కోర్టుకు తెలిపారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయన్నారు. తనతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. కోర్టు అరగంట పాటు కేటీఆర్ వాంగ్మూలాన్ని నమోదు చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది.

# ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు..



అమరావతి: దీపావళి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖలో శారదాపీఠానికి భూకేటాయింపును రద్దు చేసింది. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. కేబినెట్ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ అమలులో భాగంగా నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో వారి ఖాతాలో నగదు జమయ్యేలా చూడాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వంపై ఏడాదికి రూ.2,700 కోట్ల భారం పడుతుందని కేబినెట్ పేర్కొంది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకోవడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్యను పెంచేందుకు చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి గత జగన్ ప్రభుత్వం ఇచ్చిన 15 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది.

### రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు..

# రెడ్‌బుక్ పాలన సాగుతోంది

మొదటి పేజి తరువాయి



ఆమె మృతికి కారణమైన నవీన్ టీడీపీకి చెందిన వాడని, అతను స్థానిక ఎంపీతో సన్నిహితంగా ఉండేవాడని ఆరోపించారు. సీఎం చంద్రబాబుతో కలిసి అతను దిగిన ఫొటోలు కూడా ఉన్నాయన్నారు. నిందితుడు తమ పార్టీకి చెందినవాడు కావడంతోనే టీడీపీ నిస్సిగ్గుగా అతడ్ని కాపాడాలని చూస్తోందని జగన్ దుయ్యబట్టారు. ఇంతవరకూ మృతురాలి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే, హోంమంత్రి ఎవరూ పరామర్శించకపోవడం శోచనీయం అని జగన్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతకు దిగజారిపోయాయో దళిత మహిళలను చూస్తే అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళలకు దిశయాప్ ద్వారా భద్రత కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా జగన్ గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఆడవాళ్లకు రక్షణ ఉండేదన్నారు. ఇదిలాఉంటే.. నిందితుడు నవీన్‌ను తెనాలి పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. సహానా-నవీన్ మధ్య అప్పు విషయమై ఉన్న తగాదాలే ఆమె హత్యకు కారణమని పోలీసులు వెల్లడించారు. అలాగే టీడీపీతో నవీన్‌కు ఎలాంటి సంబంధం లేదని పోలీసులు తెలిపారు. ఇంత స్పష్టంగా పోలీసులు చెబుతున్నా.. వైసీపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని టీడీపీ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

# మొదలు పెట్టిన ప్రియాంక గాంధీ...



ఈ సందర్భంగా స్పందించిన రాహుల్ గాంధీ... వయనాడ్ అవసరాల కోసం ఉద్వేగభరితమైన ఛాంపియన్ గా, పార్లమెంట్ లో శక్తివంతమైన వాయిస్ గా ప్రియాంక ఎదుగుతారని అన్నారు. వయనాడ్ ప్రజలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని.. వారికి తన సోదరి ప్రియాంక గాంధీ కంటే మెరుగైన ప్రతినిధిని తాను ఊహించలేనని తెలిపారు. కాగా... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2024 లోక్ సభ ఎన్నికల్లో యూపీలోని రాయ్ బరేలీ తో పాటు, కేరళ లోని వయనాడ్ లోనూ విజయం సాధించారు. అనంతరం.. వయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈ సమయంలో వయనాడ్ లో ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు ప్రియాంకా గాంధీ.. సోమవారం ఢిల్లీలో మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. వయనాడ్ ఉప ఎన్నికలో మరోపక్క ప్రియాంక గాంధీపై భారతీయ జనతాపార్టీ తన అభ్యర్థిని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. నవ్య హరిదాస్ ను ఎంపిక చేసింది. ఇదే సమయంలో.. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరుపున సత్యన్ మొకెరి పోటీ చేయనున్నారు. దీంతో.. ఈ ఉప ఎన్నికలో వయనాడ్ లో త్రిముఖ పోరు తప్పదని అంటున్నారు.

## ఆస్తుల వివాదం.. తల్లి, చెల్లిపై పిటిషన్ వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్

అమరావతి: తల్లి విజయమ్మ, చెల్లి వైఎస్ షర్మిలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ షేర్ల వివాదంపై క్లాసిక్ రియాల్టీ ప్రైవేటు లిమిటెడ్, వైఎస్ జగన్, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఐదు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విషయం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ పిటిషన్‌లో వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మతో పాటు సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్, చాగరి జనార్దన్ రెడ్డి, కేతిరెడ్డి యశ్వంత్ రెడ్డి, రీజినల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తెలంగాణలను ప్రతివాదులుగా చేరుస్తూ పిటిషన్ వేశారు. తాము కంపెనీ అభివృద్ధి కోసం కృషి చేశామని తెలిపారు. 2019 ఆగస్టు 21న ఎంవోయూ ప్రకారం విజయమ్మ, షర్మిలకు షేర్లు కేటాయించామని పేర్కొన్నారు. కానీ వివిధ కారణాలతో కేటాయింపు జరగలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ షేర్లను విత్ డ్రా చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నామని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన ఒక పిటిషన్ వేయగా.. సెప్టెంబర్ 11వ తేదీన మూడు పిటిషన్లు, అక్టోబర్ 18న మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తాజాగా విచారణ చేపట్టిన ఎన్‌సీఎల్‌టీ.. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 8వ తేదీకి వాయిదా వేసింది.

### ఆ బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

# ప్రకటించిన సీఎం చంద్రబాబు..

మొదటి పేజి తరువాయి



అతడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరుపుతామని చెప్పారు. బాలిక సోదరుడి చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. బాలిక తల్లికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. అనంతరం ఇంఛార్జ్ కలెక్టర్, టీడీపీ నేత శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి చెక్ అందించారు. ఇంటర్ చదువుతున్న బాలిక.. ప్రేమోన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి చనిపోయింది. మాట్లాడుకుందామని పిలిచిన నిందితుడు.. పక్కా ప్లాన్ ప్రకారం తన వెంట పెట్రోల్ తెచ్చుకున్నాడని, బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులు తెలిపారు. తీవ్రమైన కాలిన గాయాలతో బాలిక మృత్యువాత పడింది. బద్వేల్ లో జరిగిన ఈ దారుణం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. నిందితుడికి టీడీపీ నేతలతో సంబంధాలు ఉన్నాయని వైసీపీ నేతలు, కాదు కాదు.. వైసీపీ నేతలతోనే సంబంధాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ కేసులో నిందితుడిని కాపాడేందుకు ప్రభుత్వంలోని పెద్దలు ప్రయత్నిస్తున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. చంద్రబాబు పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ఏపీలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని ధ్వజమెత్తారు.

### బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..

# నోటీసుతోనే జవాబిస్తానన్న సంజయ్



హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని నోటీసుల్లో కేటీఆర్ పేర్కొన్నారు. అక్టోబర్ 19వ తేదీన బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ నోటీసుల్లో పేర్కొన్నారు. నేను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డానని సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా ఆయన ప్రస్తావించారని నోటీసుల్లో పేర్కొన్నారు. బండి సంజయ్ చేసిన కామెంట్స్ తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని నోటీసుల్లో కేటీఆర్ తెలిపారు. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ లాంటి వ్యక్తి చేసే ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి ఉంటుంది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఇష్టానుసారంగా తన పరువునకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నోటీసుల్లో కేటీఆర్ హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయని, దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. తనపై చేసిన నిరాధారమైన వ్యాఖ్యలకు వారంరోజుల్లోగా బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

బండి సంజయ్ స్పందిస్తూ..

కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక లీగల్ నోటీసులా..? విమర్శలకు నోటీసులే సమాధానమా.. అంటూ సంజయ్ ప్రశ్నించారు. నేను కూడా నోటీసులు పంపుతా.. కాచుకో. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చా. మాటకు మాట.. నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. లీగల్ నోటీసులతో తమను బెదిరించాలని చూస్తే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేక ఈ నోటీసులు పంపించారని, కేటీఆర్ పరిస్థితిని చూస్తుంటే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తులం కాదన్నారు. కేటీఆర్‌పై తాను మొదట ఆరోపణలు చేయలేదని, తనపైనే ఆయన మొదట చేశారని, దీంతో తాను స్పందించాల్సి వచ్చిందన్నారు. కేటీఆర్ బాగోతం ప్రజలందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు అంశాల్లో ఏం జరిగిందో యావత్ తెలంగాణకు తెలుసునన్నారు. ఆ కేసులను నీరుగార్చారని ఆరోపించారు. ఇప్పటి వరకు తాను కేటీఆర్ మాటలకు మాటలతోనే కౌంటర్ ఇచ్చానని, తనకు లీగల్ నోటీసులు పంపించినందున తానూ నోటీసులతోనే బదులిస్తానని తెలిపారు. తాము చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తామని, వాటితోనే ముందుకు సాగుతామన్నారు.


## జాతీయ జల అవార్డులలో అపూర్వ విజయం సాధించిన కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ




ఢిల్లీ: ఐదవ జాతీయ జల అవార్డులు 2023లో ఉత్తమ సంస్థ (పాఠశాల/కళాశాల కాకుండా) కేటగిరీలో కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సగర్వంగా అఖిల భారత స్థాయిలో ద్వితీయ బహుమతిని పొందింది. ఈ అవార్డు ప్రదానోత్సవం అక్టోబర్ 22, 2024న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ కార్యక్రమానికి వైభవాన్ని జోడించారు. జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక పురస్కారం, వివిధ విభాగాలలో జల వనరుల నిర్వహణ మరియు పరిరక్షణలో అత్యుత్తమ విజయాలను గుర్తిస్తుంది. నీటి పొదుపు నిర్వహణలో ప్రశంసనీయమైన కృషికి విశ్వవిద్యాలయం గుర్తింపు పొందింది, గణనీయమైన రీతిలో జాతీయ గుర్తింపునూ సంపాదించింది.నీటి సంరక్షణ పద్ధతులు, పర్యావరణ అనుకూల జల వనరుల నిర్వహణ పద్ధతులలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించే సంస్థలకు జాతీయ జల అవార్డులు (నేషనల్ వాటర్ అవార్డులు) అందజేయబడతాయి. ఈ ప్రయత్నాలకు ప్రశంసా పూర్వకంగా ట్రోఫీ, ప్రశంసాపత్రం, నగదు రివార్డులను మంత్రిత్వ శాఖ అందజేసింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. జి. పార్థసారథి వర్మ ఈ విజయం యొక్క ప్రాముఖ్యతను వెల్లడిస్తూ "జాతీయ జల అవార్డులలో భారతదేశ వ్యాప్తంగా రెండవ ర్యాంక్ సాధించడం ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నాము. పర్యావరణ సారథ్యం పరంగా ఇది మా నిరంతర నిబద్ధతను సూచిస్తుంది. భవిష్యత్ కార్యక్రమాలకు బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది" అని అన్నారు. ఈ ప్రశంసలను అందుకోవడం పట్ల ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ వుల్లంకి రాజేష్ మాట్లాడుతూ, "ఈ అవార్డు మా మొత్తం బృందం యొక్క అవిశ్రాంత కృషి మరియు నిబద్ధతకు నిదర్శనం. ఇది మేము ఇప్పటికే సాధించిన విజయాలను వేడుక జరుపుకుంటుంది, నీటి సంరక్షణ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది.." అని అన్నారు. నీటి వినియోగాన్ని మెరుగుపరచటానికి, పర్యావరణ నిర్వహణను మెరుగుపరచడానికి అనేక పర్యావరణ అనుకూల పద్ధతులను విశ్వవిద్యాలయం అమలు చేస్తుంది. విశ్వవిద్యాలయ హాస్టళ్లలో డ్యూయల్ ప్లంబింగ్ సిస్టమ్స్, 28 రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, రెండు ఓపెన్ వెల్స్, ఐదు బోర్‌వెల్ ఇన్‌ఫిల్ట్రేషన్ సదుపాయాలు భూగర్భజల స్థాయిలను మెరుగుపరిచేందుకు ఉన్నాయి. అదనంగా, మేము గంటకు 24,750 లీటర్ల మిశ్రమ వడపోత సామర్థ్యంతో 21 రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసాము. క్యాంపస్‌లోని మురుగునీటి శుద్ధి కర్మాగారం నుండి రీసైకిల్ చేయబడిన నీటిని స్ప్రింక్లింగ్ సిస్టమ్ ద్వారా గార్డెనింగ్ కోసం సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. నీటి పరిరక్షణ పట్ల మా నిబద్ధత 550 సెన్సార్-ఆధారిత యూరినల్స్ మరియు సమర్థవంతమైన నీటి నిర్వహణను ప్రోత్సహించే 662 కంటే ఎక్కువ నీటి మీటర్ల ద్వారా మరింత రుజువు చేయబడింది. వ్యర్థ పదార్థాల నిర్వహణలో, మేము అన్ని వ్యర్థ వర్గాలలో 100% రీసైక్లబిలిటీని సాధించాము, క్యాంపస్‌లో సమగ్రమైన పర్యావరణ అనుకూల ప్రయత్నాలను నిర్ధారిస్తున్నాము. వనరులను సంరక్షించడానికి అవసరమైన ప్రమాణాలను నిరంతరం విశ్వవిద్యాలయం అనుసరించేలా మేనేజ్‌మెంట్, సీనియర్‌ల మార్గదర్శకత్వంలో, ఈ వినూత్న కార్యక్రమాలను అధ్యాపకులు మరియు సిబ్బందితో పాటు కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారి, అసోసియేట్ డీన్, ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ పర్యవేక్షిస్తున్నారు.

# కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి

### ఆ నలుగురి ఇజ్జత్ కీ సవాల్ గా మారిన కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నిక..



కరీంనగర్: కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది.. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు వ్యూహాలు రచిస్తున్నాయి.. కలిసొచ్చే అంశాలను లెక్కలేసుకుంటున్నాయి.. ప్రధాన, ప్రతిపక్ష పార్టీల్లోని ముఖ్యనేతలకు ఈ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ గా మారాయి.. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు ఓడినా.. గెలిచినా.. ఆ నలుగురి మీదే అందరి దృష్టి ఉండబోతోంది..దీంతో వారు స్టాటజీతో ముందుకెళ్తున్నారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ రాబోతుంది.. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికల జరగనుంది.. ఈ ఎన్నికల్లో గెలిచి సిట్టింగ్ స్థానాన్నినిలబెట్టుకోవాలని కాంగ్రెస్ కసితో ఉంటే.. ఈసారి జెండా పాతాలన్న లక్ష్యంతో కమలం, కారు పార్టీలు పనిచేస్తున్నాయి.. అధికారం ఉన్న సమయంలోనే కారు పార్టీ ఈ స్థానం నుంచి గెలవలేకపోయింది.. కానీ సారి మాత్రం బలమైన అభ్యర్థిని బరిలోకిదింపేందుకు పావులు కదుపుతోంది.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక నేతలుగా మంత్రులుగా ఉన్న శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు ఉమ్మడి కరీంనగర్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. వీరిద్దరు ఈ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతున్నారనేది ఆసక్తికరంగా మారింది.. ఏ మాత్రం తేడా కొట్టినా.. పార్టీలో వారికి గడ్డుకాలం ఎదురయ్యే అవకాశం ఉంటుందని పార్టీలో చర్చ నడుస్తోంది..దీంతో వీరిద్దరూ ఇప్పటి నుంచే ఒకే స్టాటజీతో నేతలతో చర్చలు జరుపుతున్నారు.. మరోపక్క ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్.. ఈ ఎన్నికపై గురి పెట్టింది.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల కూడా ఈ పట్టభద్రుల పరిధిలోనే ఉంది.. దీంతో ఆయన ఇజ్జత్ కీ సవాల్ గా ఈ ఎమ్మెల్సీ ఎన్నిక మారింది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ధీటుగా వ్యవహరిస్తోంది బీజేపీ.. రాష్టంలో బిజేపీ గెలిచిన ఎనిమిది ఎమ్మెల్యేలలో ఏడుగురు ఈ సెగ్మెంట్ పరిధిలోనే ఉన్నారు. నలుగురు ఎంపీలు కూడా ఉన్నారు.. కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తూ ఉండటంతో ఆయన కూడా ఈ స్తానంపై పట్టు సాధించాలని పట్టుదలతో ఉన్నారు.. ముఖ్యనేతలతో ఆయన వరుస సమావేశాలు నిర్వహిస్తూ.. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు.. పట్టభద్రుల స్థానంలో ఎవరి పట్టు ఎంతో.. ఎవరి ప్రభావం ఏమేరకు ఉంటుందో.. కొద్దిరోజుల్లో తెలియబోతోంది..

## పేద విద్యార్థుల అభివృద్దే,
## "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం లక్ష్యం.....

### రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్.....



మెదక్,(గౌతమ్ న్యూస్): ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,లో గత కొన్నేళ్లు గా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ (మెరిట్) ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.వివిద డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు , ఉపాధ్యాయుల, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు. అందిస్తున్నామని ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్టాలలో విస్తరింపస్తామని ఉమ్మడి తెలుగు రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. రజకులు అనేక ప్రాంతా లలో, జిల్లాలలో, వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అటువంటి విద్యార్థులకీ మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

## 13వ వార్డు రేగుంటలో పలు అభివృద్ధి పనులు చేయించాలని
### కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగారావు కు వినతిపత్రం.



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలోని 13వ వార్డు రేగుంటలో పలు అభివృద్ధి పనులు చేయించాలని గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావుకు 13వ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగుంటకు సబ్ స్టేషన్ మంజూరు చేయాలని సర్వే నెంబర్ 7 సర్వేనెంబర్ 25 లో గల భూమిని సర్వే చేయించి సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని గత సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు మెట్ పల్లి నుండి రేగుంట మీదుగా గతంలో ఇబ్రహీంపట్నం బస్సులో నడిచేవని రోడ్డు సరిగా లేకపోవడంతో నడుస్తలేవని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించినట్లు దాంతో కమిషనర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ గారికి లేక పంపినట్లు వారు తెలిపారు కాకా ఇంజనీర్ ను కలిసి రోడ్డు విషయం మాట్లాడితే ఇంజనీర్ రోడ్ విషయం నిర్లక్ష్యంగా మాట్లాడి మాట దాటవేస్తూ గత 60 సంవత్సరాల క్రితం ఫైలు ఇప్పుడు దొరకదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడన్నారు ముఖ్యంగా రోడ్డు కొరకు రేగుంట నుండి కెనాల్ మీదుగా మెట్ పల్లి హైవే రోడ్డు వరకు సీసీ రోడ్డు గానీ, తారు రోడ్డు గాని వేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింగ రావు కు వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాల్క శంకర్ రావు, ఆముద భూమయ్య, బి సతీష్, బి రాజం, ఏ గంగారం, శేఖర్,మల్లేశం, గంగ నరసయ్య తదితరులు ఉన్నారు.

## టేకులపల్లి మండల మాలమహానాడు ఆద్వర్యంలో
## మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25న జాతీయ మాల మాహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయలని టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ తెలియజేశారు, ఈ పాదయాత్ర ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభమై 27న టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రవేశిస్తుందని , మండలంలో ఉన్న ప్రతి గ్రామము నుండి మాలలు అందరూ కలిసి ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య , దేవరాజు, తోడేటి యాకోబు, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్, బల్లెం ప్రకాశం, కాలే ప్రసాద్, రాసమళ్ళ నరసయ్య, మీసాల ఆదాము , బల్లెం పుష్పరాజ్, గారే పృద్వి , పల్లి అశోక్, ఊళ్ళోజీ ఉదయ్, కోప్పుల లక్ష్మిప్రసాద్, కర్లపూడి సునీల్, కొప్పుల సురేష్ బాబు, గుంటి భాస్కర్, దమళ్ళ చెన్నయ, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు 45 టీ షర్ట్స్ వితరణ



గార్ల (గౌతమ్ న్యూస్): స్థానిక మండల పరిధిముల్కనూరు పాఠశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు టీ షర్ట్స్ వితరణ గావించారు. గురువారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మూల్కనూరు లో పనిచేస్తున్న టి మంజుల టీచరు చేయిత దృక్పథంతో అదే పాఠశాలలో ఐదో తరగతి వరకు అభ్యసిస్తున్న 45 మంది విద్యార్థులకు రూ 12వేల విలువ చేసి టీ షర్ట్స్ ను ఎం ఈ ఓ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కాంప్లెక్స్ హెచ్ఎంల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులు ధరించి పాఠశాలకు వస్తున్నారు. వారములో ఏదో ఒక రోజు విద్యార్థుల చేత టీషర్ట్స్ ధరింప చేయాలని ఉద్దేశంతో సరఫరా చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రసంగిస్తూ విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేయటం అభినందనీయం అన్నారు. వితరణ గావించటం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంకిడి వీరభద్రరావు, కాంప్లెక్స్ హెచ్ఎంస్ శ్రీనివాస్, పి నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వి వీరు నాయక్, మాలోత్ శివ, మోకాళ్ళ రామచంద్రు, జి భాస్కర్, ఉపాధ్యాయులు కుటుంబరావు నరేష్ భోజ్యా నాయక్, అంగన్వాడి సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజాక్షేత్రంలోకి టీఆర్ఎస్!!

### ఈనెల 29న వనపర్తి లో నిరసన సదస్సు !!
### మాజీమంత్రి హరీష్ రావు రాక!!
### రాష్ట్రంలో సమరభేరికి టిఆర్ఎస్ సైరన్!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయిన ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజా సంక్షేమని విస్మరించడానికి నిరసిస్తూ ఈనెల 29న వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిరసన నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకుడు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ రైతుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల కోసం ప్రభుత్వాన్ని నిడదీస్తూ ముఖ్యమంత్రి మెడలు వచ్చి హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం



చుట్టినట్లు అందులో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రంలో దాదాపు పదివేల మందితో పెద్ద మొత్తంలో నిరసన సదస్సులు నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పలుస రమేష్ గౌడ్, మాజీ గ్రంథాలయం చైర్మన్ బి ,లక్ష్మయ్య సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు, ప్రజా సంక్షేమానికి తుంగలో తొక్కి ముఖ్యమంత్రి మంత్రులు విదేశాల పర్యటనలు చేయడం పట్ల రాష్ట్రంలో ప్రజా సమస్యలు అస్తవ్యస్తమవుతున్నాయని అన్నారు, రైతు రుణమాఫీని ఏకకాలంలో 2023 డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం రోజు సంపూర్ణ రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని చెప్పిన ప్రభుత్వం 2024 డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం వచ్చినా కూడా రుణమాఫీ చేయలేదని ఆరోపించాడు, అంతేకాక రైతు భరోసా పథకం కింద ఎకరాలు 7500 రూపాయలు గత 2023 ఖరీఫ్ సీజన్ నుంచి రైతుల అకౌంట్లు లో జమ చేస్తామని చెప్పి మోసం చేసిందని ఈ సంవత్సరం ఖరీఫ్ సీజర్ సంబంధించిన రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా రాష్ట్ర



మంత్రి రైతుబంధు డబ్బులకు రామ్ రామ్ పలుకుతూ మంగళహారతి తిప్పి రైతులను నట్టేట ముంచినట్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు, ఈ ఖరీఫ్ సీజన్లో రైతుబంధు డబ్బులు ప్రభుత్వం ఇవ్వలేకపోతుందని సిగ్గు తప్పిన మాటలు మంత్రి చెప్పడం పట్ల రాష్ట్రంలో రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వంపై అగ్గి మీద గుగ్గిలం అవుతూ మండిపడుతున్నారని ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం పై సంవత్సరకాలంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని అన్నారు, వీటితోపాటు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రతి మహిళకు నెలకు ?2,500 ఇస్తామని 500 రూపాయలకే కేసరి సిలిండర్ ,ఇందిరమ్మ గృహాలు, బతుకమ్మ చీరలు, తో పాటు విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష సహాయంతో పాటు ఒక తులం బంగారం ఎక్కడ ఉందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ వీటితోపాటు ఇచ్చిన అనేక హామీల పై ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో కనుమరుగైపోవడం ఖాయమని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోని సాగునీరు తాగునీరు, రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి రైతాంగానికి ఈరోజు పుష్కలంగా సాగునీరు అందుతుందని అన్నారు, వీటితోపాటు ఎక్కడ చూసినా రోడ్ల వెడల్పుతో పాటు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ కార్యాలయాలు మార్కెట్ యార్డులు, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలు మెడికల్ కళాశాలలు, నిర్మించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో టిఆర్ఎస్ పార్టీ ముందుకు తీసుకుపోయిందని ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 100 కోట్ల రూపాయలతో కూడా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు, రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని రోడ్డుకి గ్రూప్ 1, గ్రూప్ 4 అభ్యర్థులు ఆందోళన చేయడం కాక విద్యుత్ శాఖ అధికారులు కూడా తమ సమస్యలను పరిష్కరించాలని రోడ్లపైకి వస్తున్నారని రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు కాక రైతులు కూడా రాష్ట్రంలో రోడ్లపై కొచ్చి ఆందోళన కార్యక్రమాలు చేయడం కాక రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం నెలకొన్నదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, దసరా పండుగ రోజు మహిళల శాపనార్థాలు చెప్పనక్కరలేదు బతుకమ్మ చీరలు ఇవ్వకుండా మహిళలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు, వీటితోపాటు అనేక సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రమాణం చేసి చెప్పిన వాగ్దానాలు ఎక్కడ





ఉన్నాయని వెంటనే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పి ప్రభుత్వం నుంచి వైద్యులుగాలని డిమాండ్ చేశారు, వనపర్తి లో ఈనెల 29 నిర్వహించే అవగాహన సదస్సు పెద్ద మొత్తంలో గ్రామాల నుంచి రైతులు నిరుద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు, పది సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయడం వల్లనే రెండుసార్లు ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ దొంగ మాటలు మాయమాటలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం కూడా రాకముందే ప్రజల్లో వ్యతిరేకత ఉన్న సంగతి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు,

# కుదేలైన రియల్ ఎస్టేట్ రంగం!!

### పుంజుకుంటుందా!! పడిపోతుందా!!
### ఉపాధికోల్పోతున్న రియాల్టర్లు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రియల్ ఎస్టేట్ రంగం రోజురోజుకు కుదేలై ఆర్థిక లావాదేవీలు స్తంభించి కొనుగోలు దారులు, అమ్మకం దారులు ముందుకు రాక రియల్ ఎస్టేట్ వ్యాపారం గతంలో కంటే ఈసారి క్షీణించిపోతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో దాదాపు వేలాదిమంది రియల్ ఎస్టేట్ వ్యాపారంపై నమ్ముకొని జీవన కొనసాగిస్తున్న వ్యాపారుల పరిస్థితి అధ్వానంగా తయారయింది, ప్రభుత్వాలు మారడం కొత్త కొత్త పాలసీలు రియల్ ఎస్టేట్ రంగంపై ఉదాసీన వైఖరి వల్లనే రియల్ ఎస్టేట్ రంగం కొత్త కొత్త నిబంధనలు ప్రభుత్వ పాలసీల వల్ల ముందుకు సాగడం లేదని వ్యాపారస్తులు అంటున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 లో ఎల్ఆర్ఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ లను ఆనాటి నుంచి నేటి వరకు నిలుపుదల చేసింది, తప్పకుండా ఎల్ఆర్ఎస్ చేసుకోవాలని








అందుకోసం వెయ్యి రూపాయల రుసుమును ప్రభుత్వం తీసుకున్నప్పటికీ నేటికీ అడుగులు పడలేదు ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ ఒక కొలికి వచ్చింది, ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వాలకు రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేయాలని సంకల్పం లేకపోతుందని అందువల్లనే రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరాస్తులు కొనుగోలు చేయాలన్న అమ్మడానికి వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది, గత నాలుగు సంవత్సరాల నుంచి భూములపై ప్లాట్ల ను రిజిస్ట్రేషన్లు చేయడం లేదని దీనివల్ల రిజిస్ట్రేషన్లు కాక రియల్ ఎస్టేట్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి, గత ప్రభుత్వం ఆనాటి నుంచి నిలుపుదల చేసిన భూముల పై ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక జిపిఏ చేసిన ఫ్లాట్లను కూడా రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఈ విషయం రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖ




### ఉందే కోటి ఎర్రమన్యం రియాల్టర్

అధికారులను వివరణ త్వరగా ప్రభుత్వం నుంచి ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే రిజిస్ట్రేషన్లు చేస్తామని అంటుంది, మొత్తం మీద గతం ఎంతో ఘన కీర్తి అనే చిన్నంగా తయారయింది, దాదాపు 60 శాతం రియల్ ఎస్టేట్ సేల్స్ పడిపోయింది, ఇండ్ల అమ్మకాలు ప్లాట్ల



బ్రహ్మం రియల్ ఎస్టేట్ వ్యాపారికి

కొనుగోలు డమాల్ అయ్యింది, రోజురోజుకు వ్యాపార పరంగా ఎంతో విస్తరిస్తున్న వనపర్తి జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం నిర్వీర్యమైంది, ఇతర ప్రాంతాల నుంచి స్థిరపడడానికి వనపర్తి లో విద్యాపరంగా, వ్యాపారంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో రియల్ ఎస్టేట్ రంగం మాత్రం పడిపోయింది, ఇండ్లు, ప్లాట్లు కొనుగోలు చేయడానికి ఎవరు ఇష్టపడడం లేదు, ప్లాటు ధరలు సగం డబ్బులు రిజిస్ట్రేషన్ ఖర్చులు అవుతున్నాయని అందువల్లనే పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు మూలంగా కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని తెలుస్తుంది, భారీ మొత్తంలో రిజిస్ట్రేషన్ శాఖలో చార్జీలు పెంచారని అందువల్లనే ఏది కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ చార్జీల భయానికి అమ్మకం దారులు కొనుగోలుదారులు వెనుకడుగు వేస్తున్నట్లు వ్యాపారస్తులంటున్నారు, రియల్ ఎస్టేట్ రంగం స్థానికతపై నే ఎక్కువ గా ఆధారపడిన ఈ రంగంపై దేశ ఆర్థిక రాజకీయ నిర్ణయాలు ప్రభావం చూపుతున్నాయి, అంతర్జాతీయ భూగోళిక ఇతర పరిణామాలు ప్రభావం కూడా రియల్ ఎస్టేట్ రంగంపై అధికంగా ఉంటుంది, గత రెండేళ్లలో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గిపోయింది, గత అసెంబ్లీఎన్నికల ముందు నుంచి స్థిరాస్తి రంగం మందగమనంలో పడిపోయింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోలేదు కొత్త కొత్త ప్రభుత్వ నిర్ణయాల వల్లనే రియల్ ఎస్టేట్ రంగం నేలచూపు చూస్తుందని పలువురు ఆర్థిక నిపుణులు అంటున్నారు, ప్రభుత్వాల మార్పు బ్యాంకులలో వడ్డీ రుణాలు పెంపు ఆర్థిక





గోకం నరసింహా రియల్ ఎస్టేట్ వ్యాపారి

మందగమనం, భూముల విలువ సవరణ, రియల్ ఎస్టేట్ రంగంపై ముప్పేట దాడి జరుగుతుందని చెప్పవచ్చు, గత ఎన్నికల నుంచి మొదలైన ప్రతికూల పరిస్థితి క్రమంగా తారాస్థాయికి ఇచ్చేది రేవంత్ సర్కార్ కూతమిచ్చే పాలసీలు నిర్ణయాలపై ఎలాంటి స్పష్టత ఇప్పటివరకు తీసుకోలేదు అందువల్లనే రియల్ ఎస్టేట్ రంగం నిరాశలోకి జారిపోయింది, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని, భూముల పై ప్లాట్ల ను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు,

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి


### కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్ల పాటు అధికారంలోకి ఉండి గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. ఎంతోమంది గల్ఫ్ కార్మికులు విదేశాల్లో గత పది సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత పది సంవత్సరాల్లో ఎంతోమంది గల్ఫ్ కార్మికులు ఇక్కడి నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోయారని, అయినప్పటికీ వాటిపైన గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఈ సందర్భంగా ముందడుగు వేసిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## వనపర్తి సిఐగా కృష్ణ బాధ్యతలు!!

### వనపర్తి టౌన్ ఎస్ఐగా హరి ప్రసాద్!!



వనపర్తి సిఐ ఎం కృష్ణ





వనపర్తి టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం, కృష్ణ తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు, గతంలో ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణంరావు బదిలీపై హైదరాబాద్ కు వెళ్లారు, ఆయన స్థానంలో వనపర్తి ప్రాంతానికి చెందిన ఎం కృష్ణ వనపర్తి సిఐ గా బాధ్యతలు తీసుకున్నారు, అదేవిధంగా వనపర్తి టౌన్ ఎస్ఐగా గతంలో ఇక్కడ పనిచేసిన జయన్న నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విఆర్ఓ కు బదిలీ కాగా ఆయన స్థానంలో వనపర్తి సర్కిల్ పరిధిలోని గోపాల్ పేట ఎస్సైగా పనిచేస్తున్న హరిప్రసాద్ వనపర్తి పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా శాంతి భద్రతలే తమకు ప్రధాన లక్ష్యమని వనపర్తి పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పొందాలని మాదకద్రవ్యాలు గంజాయి, తో పాటు సైబర్ క్రైమ్ నేరలపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అన్నారు,

## తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నీ కలసిన

### తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూసపాటీ శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన చర్మకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు తెలంగాణ లేదర్ పరిశ్రమల (లిడ్ క్యాప్)ను పునర్ నిర్మాణం చేసి వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి చైర్మన్ డైరెక్టర్ లను నియమించి రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని చర్మకారుల సంఘాల జేఏసీ డిమాండ్ కేంద్ర రాష్ట్రలలో ఇందిరమ్మ రాజ్యం రావాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్మకారుల సంఘాలు గాంధీ భవన్ మెట్లపై వందలాది మందితో బూట్ పాలిష్ కార్యక్రమం చేసి ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కొరకు రాష్ట్ర వ్యాప్తంగా బూట్ పాలిష్ లాంటి కార్యక్రమలు చేసి రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మా కృషి చేయడం జరిగింది.ప్రభుత్వం వచ్చాక 35 కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి చేనేత మరియు మత్స్యకారుల సొసైటీలను ఏర్పాటు చేసి తెలంగాణలో అత్యధికముగా మాదిగ జనాభా కలిగి ఉండి ప్రధాన వృత్తి పై ఆధారపడి బ్రతుకుతున్న చర్మకారులకు లిడ్ క్యాప్ సంస్థను అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ధర్మం కాదని తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తెలిపిన సమస్యలపై న్యాయం చేయాలనీ మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు అమరపాలి రవీందర్, దేవరకొండ సోమరాజు, బోగా సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపెడతా

### రూ.33లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ప్రాధాన్యతనిస్తూ, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, నందతండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్బోర్డు కాలనీలో రూ.33లక్షల ఏడిపి నిధులతో నందతండా, బృందావనం గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించనున్న వాటర్ ట్యాంకు గురువారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్రాగునీరు సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలను, బస్తీలను గుర్తించామని, త్వరలో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలతోపాటు గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలు ఉన్న మేజర్, మినీ నీటి పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని, వినియోగంలో లేని పథకాలకు మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మిక వాడల్లో యాజమాన్యం నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాంక్ నిర్మాణాన్ని త్వరితగతిన నాణ్యతతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య ,ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ కృష్ణ, అధికారులు తిరుమల్, భూమిక, పంచాయతి ప్రత్యేక అధికారి, స్థానిక నాయకులు వాసిరెడ్డి మురళి, రాంబాబు, పౌల్, గుండు శ్రీను, మహేష్, మాలోత్ మురళి, మంగీలాల్, శ్రీరామ్, రామోజీ, తులసీరామ్, మోహన్ రెడ్డి, మోహన్ రావు, తంబళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిటిఓ ని సన్మానించిన సేవలాల్ సేన



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ డిటీఓ గా బాధ్యతలు చేపట్టిన భద్రు నాయక్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, చాలువాతో సన్మానించిన సేవా లాల్ సేన సైనికులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్, జాతీయ నాయకులు దారవత్ మోతిలాల్ నాయక్,జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, బాణోత్ రాము నాయక్, అజ్మీరా రవి నాయక్ పాల్గొన్నారు. అదేవిదంగా మహబూబాబాద్ జిల్లా డిటిఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్.



## డాక్టర్ కందుల దినేష్

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మత ల పై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ గురువారం బద్దుతండ లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు ఉపాధ్యాయ సిబ్బందికి అవగాహన సమావేశం మరియు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్



గ్రంధి పనిచేయక థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి అవ్వదని తద్వారా శరీరంలో జీవక్రియలు తగ్గిపోయి ఆహారం శక్తిగా మారి ఖర్చుయిపోకుండా కొవ్వుగా నిలవజేయబడి బరువు పెరుగుతారని అలాగే గర్భధారణ సమస్యలు, బలహీనత, అలసట,జుట్టు ఊడిపోవడం చర్మం పొడి బారిపోవడం పిల్లల్లో వయసుకు తగ్గ చురుకుదనం లేకపోవడం, పెరుగుదల లోపం, జ్ఞాపక శక్తి తగ్గడం, చదువులో ఆటల్లో ప్రతిభ చూపలేకపోవడం పుట్టుకతో చెవుడు, మూగతనం, మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం,

## ఆయాడిన్ ఉప్పు తోనే ఆరోగ్యం



గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని దీనితోపాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు, పాలు పాల పదార్థాలు అన్ని రకాల తాజా ఆకుకూరలు కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు చివర్లో పిల్లలకు ఉప్పులో అయోడిన్ ఉందా లేదా తెలుసుకోవడానికి ఉప్పును ఎలా పరీక్షించాలో పిల్లలకు చూపించారు కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశాంత్ కృష్ణవా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి ఆరోగ్య సహాయకురాలు స్వప్న స్టాఫ్ నర్స్ భవాని ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు కవితా మంగమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

## నేడే సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ 358 కోట్లు చెల్లింపు

## ఒక్కో కార్మికుడికి 93,750 రూపాయలు వర్తింపు

### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు వెల్లడి...

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సింగరేణి కార్మికులకు నేడే దీపావళి బోనస్, (పి ఎల్ ఆర్ ఎస్) చెల్లింపు బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు నేడు మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన. దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన




విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజాదరణ కలిగిన ఏకైక పార్టీ బిజెపి!!

### బిజెపి వైపు ప్రజల నీరాజనం!!

### సభ్యత్వం ముమ్మరం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతీయ జనతా పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలతో సైతం గిరిజన తండాలలో గ్రామీణ ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ముమ్మరంగా కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు



రవీందర్, బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి అక్కడ రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, బచ్చు రాము, సీతారాములు అన్నారు,





బిజెపిలో లేదని కేవలం బిజెపి పార్టీ ప్రజల పార్టీగా దేశ ప్రజలు గుర్తిస్తూ బిజెపి వైపు అడుగులు వేస్తున్నారని బిజెపి నాయకులు అన్నారు, ఇప్పటివరకు దాదాపు 20వేల పైచిలుకు బిజెపి సభ్యత్వాలు చేయడం జరిగిందని రాబోయే మరికొన్ని రోజుల్లో 30 వేల పైచిలుకు సభ్యత్వాలు చేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీ కంకణం కట్టుకొని ప్రతి కార్యకర్త కూడా పార్టీ శ్రేయస్ కోసం కృషి చేస్తున్నారని అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు, ఈ రాష్ట్రంలో





గత నెల రోజుల నుంచి వనపర్తి జిల్లాలో 14 మండలాలలో బిజెపి సభ్యత్వం చేపట్టుకున్నామని ఎక్కడ చూసినా ప్రజలు బిజెపి ప్రజాధరణ కలిగిన పార్టీగా గుర్తిస్తూ బిజెపి పార్టీలో సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి ప్రజలు మూడోసారి అధికారం కట్టబెట్టారని అందువల్లనే ఈ దేశం ఈ రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలంటే బిజెపికే సాధ్యమవుతుందని ప్రజాధరణ కలిగిన ఏకైక పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందని అన్నారు, క్రమశిక్షణ కలిగిన పార్టీగా పార్టీలో ఎలాంటి కుమ్ములాటలు వర్గ బేధాలు వర్గ పోరు ఏ రోజు కూడా



టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి రైతన్న సమస్యలను విస్మరించి రైతు భరోసా పథకానికి పంగనామా పెట్టిందని ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## నేడు జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సభకు

# ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం

### కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో నేడు అనగా 25.10.24 శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకి కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం సింగరేణి కార్మిక ప్రాంతం రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ పాల్గొంటారని కావున ఈ యొక్క సభని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ కోరుతూ గతంలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీని కలిసి కార్మికులు పడుతున్న అనేక ఇబ్బందుల గురించి వారికి వివరించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి, సింగరేణి చైర్మన్ అండ్ ఎం.డి బలరాం ని కలిసి సమస్యలపై వివరించడం జరిగింది కాంట్రాక్ట్ కార్మికులకు 22 జీవోను అమలు చేయుటకు సింగరేణి ఎం.డి సుముఖత వ్యక్తం చేయడం జరిగింది. దాన్లో భాగంగానే కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా రాసూరి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎటువంటి అనుమతి లేకుండా..

# యదేచ్చగా మట్టితోలకాలు..

### అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు తహశీల్దార్ బి.విజయ



బయ్యారం(గౌతమ్ న్యూస్): బయ్యారం ,మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా ఎటువంటి మట్టి అనుమతి లేకుండా జేసిబి లతో ట్రిప్పర్ లారీలకు మట్టి నింపుతూ కొంత మంది క్యాష్ చేసుకుంటున్నారు.



మట్టితోలకాలు నిర్వహించాలంటే పట్టాభూమి యజమాని ద్వారా మట్టి అనుమతులు ,స్థానిక రెవిన్యూ ,మైనింగ్ అధికారుల అనుమతి పొంది తోలకాలు నిర్వహించాలి.ఏశాఖ అదికారుల అనుమతి లేకుండా మండల కేంద్రంలోని చర్లపల్లి పంచాయతీ పరిదిలో




రామచంద్రాపురం ,ప్రధాన రహదారి పక్కనే రిజర్వు ఫారెస్టు పక్కనే రైతు పట్టా భూమి లో ట్రిప్పర్ మట్టి లోడ్ మూడు నుండి నాలుగు వేల రూపాయల కు ఇంటి నిర్మాణ ,రియల్ ఎస్టేట్ భూముల కు మట్టి తరలిస్థూ క్యాష్ చేసుకుంటున్నారు. దీనిపై తహశీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా మండలంలో మట్టి అనుమతి వివరాలు కోరగా మట్టి అనుమతులు మీము ఇవ్వలేదని తెలిపారు. ,మట్టి తరలించే ప్రాంతాన్ని సందర్శించారు.అనుమతులు లేకుండానే మట్టి తరలించినట్లు గుర్తించినట్లు తెలిపారు.మొదటి తప్పుగా వారిని మందలించి వదిలేసి నట్లు తెలిపారు. మళ్లీ అనుమతులు లేకంండా తవ్వకాలు సాగిస్థే వాహనాలను సీజ్ చేస్థామని హెచ్చరించినట్లు తెలిపారు

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్రములో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ను అమలు చేసి కార్మికులకు మేలు చెయ్యాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు.ములకలపల్లి మండలం నర్సాపురం కోటమ్మ గుడి వద్ద జరిగిన హమాలీ కార్మిక సంఘము మండల 6 వ మహాసభ నకిరికంటి పుల్లారావు అధ్యకతన జరిగింది, ఈ మహాసభ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న నరాటి ప్రసాద్ మాట్లాడుతు హమాలీ కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని కష్టం మీద కుటుంబాలు ను పోసిస్తున్నారు అని ప్రభుత్వం ల నుండి రూపాయి కూడా ఆర్థికంగా సహాయం అందటం లేదు అని అన్నారు. హమాలీ కార్మికులు మూటలు మోసి 50 ఏళ్లకే వృద్ధులు అవుతున్నారు అని అనారోగ్యం బాధ పడుతున్నారు అని చిన్న వయసు లో మోకాళ్ళ నొప్పులు. నడుం నొప్పులు తో అలమటిస్తున్నారు అని తక్షణమే భవన నిర్మాణ కార్మికు చట్టం మాదిరిగా హమాలీ కార్మిక సంక్షేమ చట్టం అమలు కు కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం లు చొరవ చూపాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండి యూసుఫ్, వేల్పుల మల్లికార్జున్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్.కె. జబ్బార్, నాయకులు నరాటి రమేష్, అనుముల సాయి, మిర్యాల వెంకన్న, నిమ్మల వెంకటేస్వర్లు, గద్దల రమేష్, ముళ్ళపూడి కేశవలు, వీరయ్య, రాంబాబు, రాచురి రంగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేస్తే.... -తప్పుడు ప్రచారాల.....

## నాపై ఆధారాలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం...




### మన్నే సాయిచరణ్....


మెదక్,(గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగయ్య పేట గ్రామానికి చెందిన మన్నె సాయిచరణ్ ప్రజల కోసం సేవ చేస్తే, ఆపదలో ఉన్నవారికి




ఆదుకుంటే ఒక చానల్లో తప్పుడు ప్రచారాలు రాస్తున్నారని మన్నే సాయిచరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడం తప్పు... ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం నేరమా...అని ఆయన అన్నారు. నేను సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ప్రజలకు సేవ చేయడానికి నాకు ఎంతో ఇష్టమని, నేను ఏమైనా తప్పు చేస్తే నిరూపించి చట్టపరమైన చర్య తీసుకోవాలని, ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేస్తే లేనిపోని ఆరోపణలతో వార్తలు రాయడం ఎంతవరకు సమంజసం అని సాయి చరణ్ ప్రశ్నించారు. నాపై ఏదైనా తప్పుడు ఆరోపాలు ఉంటే వెంటనే రుజువు చేయాలని సాయి చరణ్ అన్నారు.

### కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...

నాపై తప్పుడు వార్తలు రాసిన విలేకరులపై కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని సాయి చరణ్ తెలిపారు. నాపై తప్పుడు వార్త రాసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు



# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి!!

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): విద్యార్థులు తమ లక్ష్య సాధనకు విద్యార్థి దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడంఅలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని వనపర్తి జిల్లా రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు గురువారం రోజు వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడం తో పాటు మానసికంగా



బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. అదేవిదంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీ కుటుంబాలలో/గ్రామాలలో డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని, చట్ట వ్యతిరేకం గా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్ కు 24 గంటలలో సమచారం అ%శీ%దించాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి తరాల పౌరులు కావున నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాల ను తెలుసుకోవాలని అందుకు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్ నాయక్, మెకానికల్ హెచ్ ఓ డి,శ్యామ్ రావు, కళాశాల అధ్యాపకులు మరియు 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# కల్లోజి జయమ్మ ధన్యజీవి

### నివాళులర్పించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తన పిల్లలను సమాజంపట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన కల్లోజి జయమ్మ ధన్యజీవి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ పాత్రికేయులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ సంస్మరణ సభ గురువారం వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలో జరిగింది. సభకు హాజరైన కూనంనేని తొలుత జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, నేరెళ్ల రమేష్, మద్దెల శివకుమార్ తదితరులు వున్నారు.

## తెలంగాణ స్టేట్ మొదటి పోలీస్ డ్యూటీ మీట్ లో

## గోల్డ్ మెడల్ అందుకున్న కే.అంజయ్య ను సన్మానించిన

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): ఈనెల 16వ -19వ 2024 తారీఖున తెలంగాణస్టేట్ పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ స్టేట్ మొదటి పోలీస్ డ్యూటీ మీట్ లో భద్రాద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బీడీ టీమ్ లో పనిచేస్తున్నా కే.అంజయ్యకు సీఐడీ ఛీఫ్ శిఖాగోయల్ పోలీసుఅకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్త్ అండ్ ఆడిషనల్ డిజీ స్వాతి లక్రా మేడమ్ చేతులు మీదుగా రూమ్ సెర్చ్ గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఎవరైనా వీఐపి లు వివిఐపి లు ఒక ప్రదేశానికి వచ్చినప్పుడు వాళ్లు వుండే రూమ్ ని ఎలాంటి అనుమానా స్పద వస్తువులు వుండకుండా చూసుకునే విధానంలో తెలంగాణ రాష్టం నుండి 7 జోన్లు 5 కమిషనర్ రేట్స్ పాల్గొన్నాయి మనజిల్లాకు గోల్డ్ మెడల్ రావడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అంజయ్యకు ఎస్పీ ఛాంబర్ కు పిలిచి శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు.

## డీటిఓ భద్రు నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా డిటిఓ గా భద్రు నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో మహబూబాబాద్ జిల్లాలోనే విధులు నిర్వహించి బదిలీ పై జగిత్యాల వెళ్లిన భద్రునాయక్, జగిత్యాల నుండి మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా అయన ను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దంతాలపల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): పోలీస్ అమరవీరుల ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా



గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. పి రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సుమారు 100 బైక్ లతో ర్యాలీ తీయడం జరిగింది. పోలీస్ అమరవీరులకు జోహార్లు అని నినాదాలు చేసుకుంటూ పోలీస్ అమరవీరులను స్మరించుకున్నారు.

## డిగ్రీ కళాశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): జ్ఞానోదయ పీజీ అండ్ డిగ్రీ కళాశాల లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు నిర్వహానికి ముఖ్యఅతిథిగా



పాల్గొన్న ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్ ఎవరైనా కుటుంబ సభ్యులు గానీ స్నేహితుల్లో గాని ఇతరత్రా తెలిసిన వ్యక్తుల్లో గాని మాదక ద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి తదితర దురాలవాట్లకు లోనైనా వారు ఉంటే పోలీస్ డయల్ నెంబర్ కు వారికి తెలియజేయాలని వారి పేరు నెంబరు సీక్రెట్ గా ఉంచుతామని డ్రగ్స్ వాడుతున్నా వారికి పోలీస్ కౌన్సిలింగ్ ద్వారా వారిని మారక దవ్యాలకు దూరంగా ఉంచే విధంగా కౌన్సిలింగ్ ఇస్తామని .మీ బాధ్యతగా వహించి విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ మాకు విద్యార్థులకు తెలియజేశారు .అలాగే తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం నా పాత్ర పై ప్రతి ఒక్క విద్యార్థులు వారి వారి అవగాహనతో ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొని రాయాలని ఇది యువతకు మార్గ దర్శకంగా ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ చిరంజీవి కి కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చేరుకున్న తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో గవర్నర్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీవో బి రాహుల్ ఎస్పీ రోహిత్ రాజ్ పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.అనంతరం గవర్నర్ కు గౌరవ వందనం సమర్పించిన పోలీసుఅధికారులు.శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్కు సాంప్రదాయపరంగా పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు . అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ ఐటీడీఏ పీవో పినపాక శాసనసభ్యులు మరియు దేవస్థానం ఈవో ఇతర అధికారులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గవర్నర్కు సన్మానించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఓంకార చిత్రపటం ముందు నివాళులర్పిస్తున్న నాయకులు

### కష్టజీవుల అభిమాన నాయకుడు ఓంకార్




నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): కష్టజీవుల అభిమాన నాయకుడు ఎం సి పి ఐ యు వ్యవస్థాపకుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్ ఓంకార్ అని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు.. మండల కేంద్రంలోని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమం సాంబయ్య అధ్యక్షతన జరగగా ఆ మహానుభావుడు చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నిలబడి దురల భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలను నిర్వహించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం సర్కారుకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు మద్ది కాయల ఓంకారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలన్నారు. నేటి సమాజానికి ఓంకార్ జీవిత చరిత్ర ఆదర్శమని గుర్తు చేశారు. అనంతరం లెంకాలపల్లి లో సైతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు. రవి.రాకేష్. వీరస్వామి. మొగిలి. శ్రీనివాస్ రమేష్. ఆటో యూనియన్ సభ్యులు. ఓంకార అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు ఓంకార్

నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): కష్టజీవుల అభిమాన నాయకుడు ఎం సి పి ఐ యు వ్యవస్థాపకుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్ ఓంకార్ అని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు.. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమం సాంబయ్య అధ్యక్షతన జరగగా ఆ మహానుభావుడు చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నిలబడి దురల భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలను నిర్వహించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం సర్కారుకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు మద్ది కాయల ఓంకారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలన్నారు. నేటి సమాజానికి ఓంకార్ జీవిత చరిత్ర ఆదర్శమని గుర్తు చేశారు. అనంతరం లెంకాలపల్లి లో సైతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు. రవి.రాకేష్. వీరస్వామి. మొగిలి. శ్రీనివాస్ రమేష్. ఆటో యూనియన్ సభ్యులు. ఓంకార అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేకి నచ్చిన వారికే ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీలో చోటు




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ మరియు ఎంపిక కమిటీల ఏర్పాటులో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు సూచించిన సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించాలని కౌన్సిలర్లు సూచించిన సభ్యుల పేర్ల జాబితాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కి అందజేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## బ్యాగరి బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ ! చింతల వెంకటరామిరెడ్డి!!



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాలమ్మ గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ సంఘటన గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల పి ఎ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి తన సొంత నిధుల నుండి వారి కుటుంబానికి 6000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో జంగరాయి వెంకటేష్, కుల వెంకటేష్, బ్యాగరి నాగరాజ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు !!



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల కేంద్రం లో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మరియు శివంపేట మండల ప్రజాప్రతినిధులు వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. శివంపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మాధవరెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సుధీర్ రెడ్డి, సులోచన ధర్మారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొట్టుముక్కుల, నవీన్,వీరేష్, బలవంత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, గోమారం ఎక్స్ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మండల్ సీనియర్ నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ ఎల్లమ్మ గుడి వద్ద సెంట్రింగ్ డబ్బాలు చోరీ!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో సెంట్రింగ్ డబ్బాలు చోరీ ఆయన సంఘటన అర్ధరాత్రి చోటు చేసుకుంది. తూప్రాన్ నర్సాపూర్ హైవే పక్కన పోలీస్ స్టేషన్ కు దగ్గరలో శివంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ డబ్బాలు ఆలయ నిర్మాణం పనుల వద్ద ఉంచారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 100 సెంట్రింగ్ డబ్బాలు చోరీ చేశారు . ఆ విషయమును ఉదయం గుర్తించిన మేస్త్రి రాజు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ ను పరిశీలించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్,





పోలవరం (గౌతమ్ న్యూస్): ఏలూరు జిల్లా... బుట్టాయిగూడెం మండలం ఉప్పలపాడు గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ ను పరిశీలించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్, పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు, ట్రైకర్ చైర్ మెన్ బోరగం శ్రీనివాస్.... ఘన స్వాగతం పలికిన విద్యార్థులు , టీచర్స్.... స్కూల్ టీచర్ల తో సమీక్షించిన ఎంపీ , ఎంఎల్ఏ , ట్రైకర్ చైర్ మెన్... స్కూల్ లో ఉన్న సౌకర్యాలను , ఉత్తీర్ణత వివరాలను టీచర్ల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్న ఎంపీ.... క్లాసు రూములని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడిన ఎంపీ , ఎంఎల్ఏ.. పోలవరం నియోజకవర్గంలో మరొక స్కూల్ ఏర్పాటు కి కృషి చేస్తాం...

## ఎల్.హెచ్.పి.ఎస్(నంగారభేరి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందులాల్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందూలాల్ ని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా, చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం, ధూమ్డా తండాకు చెందిన, ఆంగోత్ చందులాల్, తెలంగాణ ఉద్యమం తో పాటు విద్యా రంగ సమస్యల పై, సామాజిక ఉద్యమంలో ముందుండి పోరాటం చేస్తూ, గిరిజన హక్కులకై పోరాటం చేస్తున్న అంగోత్ చందూలాల్ నీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్.హెచ్.పి.ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్.హెచ్.పి.ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్,

### ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్

బోడ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. నూతన అధ్యక్షులు చందులాల్ మాట్లాడుతూ 1997 లో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సంఘంలో పనిచేయడం సంతోషంగా ఉందని, లంబాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటానికి భవిష్యత్తులో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిలలో కమిటీలు పూర్తి చేయటం కొరకు కృషి చేస్తానని, సంఘంలో జాతి కోసం చురుగ్గా పనిచేసేవారు స్వచ్ఛందంగా ముందుకొస్తే వారికి బాధ్యతలు ఆయా స్థాయిలలో ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులుగా వద్త్యవత్ నీల్యానాయక్ ఎన్నిక!!

### జెండాలు వేరైనా లంబాడీల ఎజెండా ఒక్కటే!!

నవాబుపేట(గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలోని బంజారా భవన్ లో గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ అధ్యక్షతన జరిగింది.






గతంలో ఎన్నికైన శ్రీ సేవాలాల్ మహారాజ్ పాత రెండు ఉత్సవ కమిటీలను సమావేశంలో రద్దుచేసి నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ రాబోవు రెండు సంవత్సరాలలో నవాబుపేట మండల కేంద్రంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నూతన దేవాలయమును నిర్మించాలని తీర్మానం చేయడం జరిగింది. సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ లంబాడి జాతి బిడ్డలుగా జెండాలు వేరైనా ఏజెండా ఒకటేనని అది శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఎజెండాలో అందరమూ పనిచేయాలని అన్నారు. ఎవరు ఏ పార్టీలో పనిచేసిన లంబాడి జాతీ అభివృద్ధి కోసం,హక్కుల కోసం అందరం ఐక్యంగా పోరాటం చేయాలని ఆ పోరాటంలో అందరము భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలు మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని, అది ఆమోదం పొందేటట్లు కృషి చేయాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోపు నూతనంగా ఏర్పాటు అయ్యే అసెంబ్లీ నియోజకవర్గాలను లంబాడీలను రాష్ట్ర యూనిట్ గా కాకుండా జిల్లా యూనిట్ గా తీసుకొని లంబాడీలకు నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను విస్లావత్ చందర్ నాయక్ కోరారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణము కమిటీ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వద్త్యావత్ నీల్యా నాయక్,గౌరవ అధ్యక్షులుగా విస్లావత్ చందర్ నాయక్,కేతావత్ లింబ్యా నాయక్ కేతావత్ రాజునాయక్,ప్రధాన కార్యదర్శిగా కేతావత్ నరసింహనాయక్, ఉపాధ్యక్షులుగా కేతావత్ శంకర్ నాయక్,విస్లావత్ తారాసింగ్ నాయక్, వత్యావత్ గోవింద నాయక్, కేతావత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్, కోశాధికారిగా వద్త్యవత్ తరుణ్ నాయక్,ఎల్.లక్ష్మణ్ నాయక్, కార్యదర్శులుగా కాట్రావత్ హరినాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కోళ్లగుట్ట భాస్కర్ నాయక్, ఎల్.ప్రేమ్ కుమార్ నాయక్, సహాయ కార్యదర్శులుగా వద్త్యావత్ చందునాయక్,వి. రాజు నాయక్, సభ్యులుగా మంగ్యా నాయక్,రవి నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వడిత్య తులసి రామ్ నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్, శ్రీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ చందు నాయక్, రామ్ చందర్ నాయక్, మంగ్యా నాయక్, శ్రీను నాయక్, ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కొక్క పాస్ బుక్ ధర 10వేల నుండి 20వేల రూపాయలు

### గిరిజన మహిళను మానసికంగా, శారీరకంగా వేధించిన ఉద్యోగులు బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో అటవీ పట్టాదారు పాసుబుక్కులు





అమ్ముకున్న ఉద్యోగులు, డబ్బులు ఇవ్వకుంటే పాస్ బుక్ మాయం చేసిన ఉద్యోగులు, పైగా గిరిజన రైతులపై దౌర్జన్యం. డిడి కార్యాలయంలో బస్తాల నిండా బయట పడ్డ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పాస్ బుక్కులు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ప్రమేయంతో ఆలస్యంగా వెలుగులోకి వైనం. జిల్లా కలెక్టర్ గిరిజన రైతుకు వెంటనే ఆర్వో ఎఫ్ఆర్ పాస్ బుక్ ఇప్పించాలి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ సారంగపాణి మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగి బాలాజీ లను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని డిమాండ్. లేనియెడల వందల మందితోని జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరిక. మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో పాస్ పుస్తకాలు అమ్ముకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామం పాత తండా చెందిన భూక్య చందర్ తండ్రి బధ్య తన వారసత్వంగా వస్తున్న రెండు ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆ భూమి కోసం గతంలో జైలుకు వెళ్లి రావడం జరిగింది. గిరిజన లంబాడి రైతుకు గత సంవత్సరం క్రితం ఆర్.వో.ఎఫ్ ఆర్ పాస్ బుక్ వచ్చింది. అట్టి పాస్ బుక్ ను డి.డి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఇవ్వకుంటే ఆరైతు జిల్లా ఫారెస్ట్ అధికారి దగ్గర పెళ్లి తమ సమస్యను చెప్పుకుని పిడిఎఫ్ రూపంలో తీసుకోవడం జరిగింది. దానిపైనే బ్యాంకులో రైతుబంధు తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత నుండి కొత్తగా వచ్చిన ఆర్ఓ.ఎఫ్.ఆర్ పట్టేదారు పాసుపుస్తకం కోసం డిడి కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే జిల్లా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పాస్ బుక్కులు ఇప్పిస్తామని చెప్పి జిల్లా టిడిపి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సారంగపాణి మరియు బాలాజీలు పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే అతని భార్యను మానసికంగా, శారీరకంగా వేధించడానికి ప్రయత్నం చేశారు. ఉద్యోగుల మాటలు వినకపోతే చివరకు పాస్ బుక్కులు మాయం చేశారు. గత సంవత్సరం నుండి జిల్లా డిడి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా వారికి న్యాయం జరగడం లేదు. పైగా గిరిజన రైతులపై దౌర్జన్యం చేస్తూ పాత తండాకు సంబంధించిన ఐదుగురు రైతుల యొక్క పాస్బుక్కులు కేసముద్రం ఎంపీడీవో కార్యాలయంలోనే ఉంది అని బెదిరించారు. ఏమైనా ఉంటే అక్కడ వెళ్లి తేల్చుకోండి అని అన్నారు. చేసేదేమీ లేక లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సహాయంతో జిల్లా డి.డి కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులను గట్టిగా నిలదీయగా డి.డి కార్యాలయంలో బస్తాల నిండా ఆర్వో ఎఫ్ఆర్ పాస్ బుక్కులు దొరికాయి అందులో గిరిజన రైతుకు సంబంధించిన బుక్కులు ఉన్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గిరిజన రైతుకు వెంటనే ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా పాస్ బుక్కులు ఇప్పించి గిరిజన రైతులకు ఇబ్బందులకు గురిచేసి, అవినీతి అక్రమాలకు పాల్పడి, పట్టా బుక్కులు దొంగతనాలకు పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్ సారంగా పాణి మరియు బాలాజీ లను వెంటనే సర్వీకాంగ్రె%స్ పానపై ప్రజాక్షేత్రంలోకి టీఆర్ఎస్!!

## మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం

పోలవరం (గౌతమ్ న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయిగూడెం నందు, ది 24/10/2024 నాడు కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు మన కళాశాలలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని డ్రగ్స్ -నష ముక్త భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.యు.వి.





ఎన్. మనేంద్రరావు గారు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గారు శ్రీ ,దుర్గా మల్లేశ్వర రావు గారు విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ గారు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు అలవాటు అయ్యి వారి జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారు, మరియు ఈ మత్తు పదార్థాలు అలవాటు వల్ల కుటుంబాలు ఏ విధంగా చిన్నాభిన్నం అవుతున్నాయి, ఆరోగ్యాలు ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారు, మొదలగు విషయాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ,మంచి అలవాట్లు నేర్చుకొని మంచి సమాజాన్ని నిర్మించాలని, సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వరరావు గారు మిగిలిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## స్కాలర్షిప్లు విడుదల చేయకపోతే భారీ ఉద్యమం తప్పదు

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు




మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8,500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులకు చదువు అనేది అందరి దాక్షగా మారింది అని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ కందసిరి జ్యోతి బస్సు, నాయకులు ప్రవీణ్, వెంకటేష్, మహేష్, వినోద్, వినయ్, ప్రవళిక, అనూష, పాల్గొన్నారు.

## డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ -సీఐ భూక్య రాజేష్



డోర్నకల్(గౌతమ్ న్యూస్): విధి నిర్వహణంలో ప్రాణతాగ్యం చేసి అమరులైన పోలీసులు గుర్తుగా... డోర్నకల్ సిఐ భూక్యా రాజేష్, అధ్వర్యంలో. గురువారం మున్సిపల్ కేంద్రం లోని రైల్వే స్టేషన్ నుండి బైపాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు..ఈ ర్యాలీలో పోలిసులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఐ రాజేష్, మాట్లాడుతూ.. విది నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాల గుర్తుగా బైక్ ర్యాలీ నిర్వహించామని అన్నారు... ప్రజల రక్షణ కోసం పోరాటంలో ప్రాణాలు పోతున్నాయని తెలిసి కూడా దేశం కోసం ప్రాణాలు అర్పించే వారే పోలీసులు అన్నారు.. వారి త్యాగంతో ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు.. వారి గుర్తుగా వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు..%జూ% ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీ చందర్ కానిస్టేబుల్స్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న. మాదా శ్రీనివాస్. కాల సుమేర్జన్ పట్టణ ప్రజలు వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ మండల ఉపాధ్యక్షుడికి తలకి గాయం



(గౌతమ్ న్యూస్): పెద్ద మంగ్య తండా కి చెందిన బిఆర్ఎస్ ఎస్టి సెల్ మండల ఉపాధ్యక్షులు జాటోత్ యాకేష్ గారికి గాయం కావడంతో పరామర్శిస్తున్న వెలికట్ట గ్రామ యువకులు పోసాని సంతోష్, వీరమనేని రాజు, శ్రీపాద వంశీ, పోసాని అనిల్, పెద్ద మంగ్య తండా మాజీ సర్పంచ్ జాటోత్ శారద రమేష్ .

## ఆకస్మిక తనిఖీ కృష్ణ ఎంఈఓ శ్రీ నిజాముద్దీన్



కృష్ణ(గౌతమ్ న్యూస్):ప్రాథమికోన్నత తంగడిగి పాఠశాలను యం ఈ ఓ శ్రీ నిజాముద్దీన్ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాల రికార్డులు, విద్యార్థుల చదువు, నూతన ఉపాధ్యాయులకు విధి నిర్వహణ పట్ల తగు సూచనలు సలహాలు చేశారు.. ఈ సందర్భంగా 6,7,8 తరగతి విద్యార్థులను పరీక్షించి వారి సామర్థ్యాలు తెలుకొని సంతృప్తి వ్యక్తం చేశారు మరియు ఉపాధ్యాయులకు తరగతి వారిగా విద్యార్థులలో సామర్థ్యాల సాధన పై సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విరుపాక్షప్ప, ఉపాధ్యాయులు పి జ్యోతి, అనిల్ కుమార్, జ్యోతి, ఇమామ్ సాబ్, ఖాశీం అలీ, సి ఆర్ పి అమీన్ రెడ్డి, అకాడమీక్ ఇన్స్ట్రక్టర్లు తదితరులు ఉన్నారు..

## భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచం విస్మరించదు

కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచం విస్మరించదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచంలో తన ప్రభావాన్ని పెంచుకోవాలని ఆకాంక్షించారు. దూరంగా ఉన్న అమెరికా అయినా, అతి సమీపంలో ఉన్న చైనా అయినా ఏ దేశమైనా భారత్ను విస్మరించదని కేంద్ర మంత్రి సీతారామన్ వాక్యనించారు. వాషింగ్టన్, డీసీలో ప్రపంచ బ్యాంక్ మరియు అంతర్జా తీయ వార్షిక సమావేశాలు 2024 సందర్భంగా సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ నిర్వహించిన 'బ్రెట్టన్ వుడ్స్ ఇన్స్టిట్యూషన్స్ ఎట్ 80: ప్రయారిటీస్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. భారతదేశం ఎల్లప్పుడూ బహుపాక్షిక సంస్థలకు మద్దతునిస్తుంది. ఏ సమ యంలోనూ ఏ బహుపాక్షిక సంస్థను బలహీనపరచ డానికి ప్రయత్నించలేదు. బహుపాక్షిక సంస్థల నుంచి ఎలాంటి పరిష్కారాలు రాకపోవడంతో వాటిపై అంచనాలు అడియాసల య్యాయని ఆమె అన్నారు.

## గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి



మోకుదెబ్బనాయకులు రమేష్ గౌడ్ డిమాండ్


దుగ్గొండి (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు అనే గీత కార్మికుడు గురువారం మల్లంపల్లి గ్రామ తాటి వనం లో వృత్తిలో బాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కాలు జారీ కింద పడ్డాడు. ఇది గమనించిన సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు లో వరంగల్ లోని ఎంజిఎం కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేరాలు గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన చేరాలు గౌడ్ కు సంబందించిన వివరాలు బీసీ కార్పొరేషన్, ఆబ్కారి శాఖ కు పంపించడం జరుగుతుందని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విదంగా తాటి చెట్ల పై నుంచి పడి గాయపడిన, శాశ్వతంగా వికలాంగులైన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నారు. గీత కార్పొరేషన్ కు చైర్మన్ తో పాలక మండలిని నియమించాలన్నారు. గాయపడిన చేరాలు గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోమల్లం పల్లి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్, గడ్డమీది ఐలయ్య గౌడ్, గడ్డమీది అశ్విన్ గౌడ్, అన్వేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వైఖరి మార్చుకోకపోతే ధీటుగా బదులిస్తాం ...

సీఎంతో పోల్చితే మాజీ ఎమ్మెల్యే స్థాయి ఎంత ...
టీఆర్ఎస్ హయాంలో గత పదేళ్ళలో లిఫ్ట్ లకు 13 సార్లు కరెంట్ బిల్లులు ...
గత 18 ఏళ్లలో... తాజాగా 9 నెలల అభివృద్ధిపై మీడియా సాక్షిగా చర్చకు సిద్ధం ..
మక్తల్ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం
మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ...




మక్తల్(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తాజాగా జరిగిన నిరసన కార్యక్రమంలో వాడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రశ్నించారు. గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టే క్రమంలో నిరసన చేయడాన్ని ఎవరూ తప్పు పట్టరని.. అయితే ఒక ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి పై పరస్పర విమర్శలు చేసుకుంటే వారి స్థాయికి సరిపోతుందని.. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే.. వాడు అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కౌంటర్ ఇవ్వరాదని అనుకున్నానని.. అయితే నియోజవర్గ ప్రజల మనోభావాలను కించపరుచుకున్నట్లు అవుతుందని.. కౌంటర్ ఇవ్వాల్సి వస్తుందన్నారు. గత 18 ఏళ్లుగా ఇదే వైఖరితో ఉన్నారని, ప్రజలూ భరించారని , ఇప్పటికీ వైఖరి మార్చుకోకపోతే నియోజకవర్గానికి చాలా నష్టం కలుగుతుందన్నారు. గత 18 ఏళ్లుగా ప్రశ్నించే తత్వం లేకనే మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుబడిపోయిందని.. ఇప్పటికీ మక్తల్ రాష్ట్ర స్థాయిలో ఎక్కడ ఉందో ప్రశ్నించుకోవాలని, ఇప్పటికైనా ప్రశ్నించే తత్వం వచ్చినందుకు సంతోషమని అన్నారు. తాను అసెంబ్లీలో సైతం కేటీఆర్, హరీష్ రావు లను ఉద్దేశించి అసెంబ్లీ భాషలోనే సద్విమర్శలు చేశానని.. ఇప్పటికీ మాజీ ఎమ్మెల్యే కనిపిస్తే రామన్న నమస్కారమని అంటానని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఇకనుంచి మీరు ఏ విధంగా మాట్లాడతారో.. తాము అదే స్థాయిలో తిప్పికొడతామని హెచ్చరించారు. అభివృద్ధి కోసం ఎక్కడికైనా వస్తానని, కలిసి పని చేసేందుకు సైతం సిద్ధమని అన్నారు. డిగ్రీ కాలేజీ తాను తెచ్చానని అంటున్నారని.. అయితే ఆయన హయాంలో తరగతులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కోర్టు సైతం ఇప్పటికీ ఎందుకు ప్రారంభం కాలేదో మాజీ ఎమ్మెల్యే చెప్పాలని సూటిగా అడిగారు. గత 18 ఏళ్లలో మీ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో, తాజాగా మా తొమ్మిది నెలల కాలంలో ఏం అభివృద్ధి పనులు చేసామో మీడియా సాక్షిగా చర్చకు సిద్ధమని, ఎక్కడికి రమ్మన్నా వచ్చేందుకు తాను రెడీ అని అన్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే ఓ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులను ఇస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అపవాదు చేశారని... అయితే టీఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో లిఫ్టులకు కరెంటు బిల్లులు రావడం అనేది ఒక ప్రక్రియ అని.. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సైతం గత పది ఏళ్లలో 13 సార్లు లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులు వచ్చాయని, అయితే రైతులు ఎప్పుడూ లిఫ్ట్ కరెంటు బిల్లులు చెల్లించరని.. తాజాగా సైతం రైతులు ఎవరు కరెంటు బిల్లులు చెల్లించరని అన్నారు. చిన్న విషయాన్ని పట్టుకొని భూతద్దంలో చూపుతూ.. రైతులను అయోమయంలో గురి చేస్తున్నారని.. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. పసుపుల వద్ద ఓ ఎంపీ ఇచ్చిన కోటి రూపాయల నిధులను గత మూడున్నర ఏళ్లుగా తొక్కి పెట్టారని.. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్వయంగా ఎంపీ ని కలిసి కోటి నిధులతో పాటు అదనంగా నిధులు ఇవ్వాలని కోరి, ఆ పనులను ప్రారంభించుకున్న సంగతి గుర్తు చేశారు . తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సైతం గొల్లపల్లి శివారులో 126 సర్వే నంబర్లు 20 ఎకరాలను గుర్తించి కలెక్టర్ సమక్షంలో భూమిని కేటాయించామని అన్నారు. 150 పడకల ఆసుపత్రి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. కృష్ణ మండల కేంద్రానికి పీహెచ్ సీ భవనం కేటాయించి మూడేళ్లయినా పనులు ప్రారంభించలేదని.. తాము ఇటీవలే ఆ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. తనకు ఇటీవలే డాక్టరేట్ వచ్చిన సంగతి గుర్తుచేస్తూ.. గత 30 ఏళ్లుగా చేసిన సేవలను గుర్తించి 75 మందిని ఎంపిక చేసి.. అందులోంచి తనకు డాక్టరేట్ ఇచ్చారని.. దానిని సైతం రాద్ధాంతం చేసేందుకు ప్రయత్నించారన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేస్తానని, ఎమ్మెల్యే పదవి ప్రజలు ఇచ్చిన భిక్ష అని, వారికి సేవ చేసేందుకే తాను ఉన్నానని, ప్రజల అవసరాల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్ ,శివరాం రెడ్డి ,అశోక్ గౌడ్ ,శంకర్ లింగం ,సుదర్శన్ గౌడ్, నరసింహారెడ్డి , పల్లె సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం!




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): ఒక జిల్లాలో 6వ ర్యాంక్ వచ్చిన బీసీ డీ అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదు, కానీ 42వ ర్యాంకు వచ్చిన ఓసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది. అదే జిల్లాలో 61వ ర్యాంకు వచ్చిన ఎస్సీ అమ్మాయికి జాబ్ రాలేదు, 452వ ర్యాంకు వచ్చిన ఓసి అమ్మాయికి జాబ్ వచ్చింది. మరొక జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన రవళి బీసీ బి అమ్మాయికి ఉద్యోగం రాలేదు, 180వ ర్యాంక్ వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. ఇంకో జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన బీ సీ డీ అబ్బాయికి జాబ్ రాలేదు, కానీ 385 ర్యాంక్ వచ్చిన ఓసి అబ్బాయికి జాబ్ వచ్చింది. మహబూబ్నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, మెదక్, ఆదిలాబాద్, నల్గొండ ఇలా 33 జిల్లాలో ఇదే పరిస్థితి. ఇవి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ లకు జరిగిన అన్యాయానికి కొన్ని ఉదాహరణలు.

### రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా

ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్స్ వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ బిడ్డలకు, ముఖ్యంగా బీసీ బిడ్డలకు రావల్సిన 11 వందల ఉద్యోగాలు రాకుండా పోయాయి. కొత్త ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మొత్తం 30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తే, ఈడబ్ల్యూఎస్ పది శాతం రిజర్వేషన్స్ వల్ల 3000 ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు కోల్పోయారు. అంటే బీసీ బిడ్డల నోటికాడి కూడును అన్యాయంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పేరా అగ్రకులాల పిల్లలకు కట్టబెట్టారు.ఈ నష్టానికి కారకులెవరు? ఈ విధానాన్ని తెచ్చిన పాలకులు దీనిని ఎలా సమర్ధించుకుంటారు? ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడైనా ఉన్నాయా? ఏ దేశ రాజ్యాంగమైన ఇలాంటి విధానాన్ని అనుమతిస్తుందా? ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా?

### రిజర్వేషన్స్ ఎవరికి ఇవ్వాలి?

తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు, సామాజికంగా వివక్షతకు గురి అయిన కులాలకు, విద్యా పరంగా, సామాజికంగా వెనకబడిన కులాలకురాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిందే రిజర్వేషన్ విధానం. నిజానికి రాజ్యాంగ రచనలో బీసీలకు అన్యాయమే జరిగింది.ఎస్సీ, ఎస్టీ లతో పాట్టె బీసీలకు రిజర్వేషన్లు ఆనాడే లభించాల్సింది. అంబేద్కర్ గారు ఆ ప్రయత్నం చేసినప్పటికీ అగ్ర కులాలతో నిండిన రాజ్యాంగ సభ ఆ ప్రయత్నాలను అడ్డుకుంది. రాబోయే ప్రభుత్వాలు ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం తగు చర్యలు తీసుకోవాలని మాత్రమే రాజ్యాంగం పేర్కొంది. 1950 నుంచి బీసీలు పోరాటం చేస్తే కాక కాలేశ్వర్ కమిషన్ వేసి, రిపోర్ట్సను కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. జనతా ప్రభుత్వం బీసీలా స్థితిగతుల అధ్యాయనానికి మండల కమిషన్ను నియమించినప్పటికి రిపోర్టు ఇచ్చే నాటికి ప్రభుత్వం కూలిపోవడంతో ఆ రిపోర్టును అట్టక్కేకించారు. చివరకు వీపీ సింగ్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తే వీపీ సింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేశారు.40 సంవత్సరాలు పోరాడితే గాని బీసీలకు రిజర్వేషన్లు రాలేవు.ఆ ఫలాలు ఇప్పుడిప్పుడే అందుకొని ఓపెన్ కేటగిరిలో పోటీపడుతున్నారు బీసీ బిడ్డలు. నాడు బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించిన ఆ పార్టీయే ఏ రకమైన పోరాటం చెయ్యకపోయినా, కమిషన్ రిపోర్టు లేకపోయినా, ఏకపక్షంగా, మెజార్టీ ఉందని, రాజ్యాంగాన్ని సవరించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుక వచ్చి ఇప్పుడిప్పుడే ఓపెన్ కేటగిరిలో పోటిపడుతున్న బీసీ బిడ్డల నోట్లో మట్టి కొట్టింది. తానతందానా అన్నట్లు బిసి కమిషన్లు సూచించిన విధంగా బి సి రిజర్వేషన్స్ పెంచమంటే 50 శాతం సీలింగ్ విధించిన న్యాయశాఖ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ ద్వారా 50శాతం సీలింగ్ దాటిన రిజర్వేషన్లను సమర్ధించడం విస్మయానికి గురి చేసింది. ఈడబ్ల్యూఎస్ అమలుకై విద్యా సంస్థల్లో ప్రత్యేకంగా 10 శాతం సీట్లను పెంచుతామని తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నష్టం జరగదని నమ్మపలికిన కేంద్రం ఎన్ని విద్యా సంస్థల్లో 10శాతం సీట్లు పెంచింది. సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టిస్తం అన్న కేంద్రం ఏ శాఖలో ఎన్ని పోస్టులు సృష్టించింది? ఈడబ్ల్యూఎస్ అమలు చేస్తున్న రాష్ట్రాలు ప్రత్యేక సీట్లు, సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించే అమలు చేస్తున్నాయా? మనరాష్ట్రంలో వైద్య విద్యా సంస్థలో ఏమి జరిగింది? ప్రత్యేక సీట్లలో, సూపర్ న్యూమరీ పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు వాటా వుండదా? ఆర్థిక ప్రాతిపదికన ఇచ్చినప్పుడు ఈడబ్ల్యూఎస్ ఓసిలతో పాటు ఎస్సీ ఎస్టి, బీసీలకు కూడా వర్తింపజేసిన కొంత న్యాయంగా అనిపించేది. అలా కాకుండా ఎస్సీ,ఎస్టి బీసీ రిజర్వేషన్ వర్తిస్తే ఈడబ్ల్యూఎస్ వర్తించదని ప్రత్యేక నిబంధన పెట్టి ఓసి పక్షపాతాన్ని చాటుకుంది ఈడబ్ల్యూ ఎస్ తెచ్చిన ఆ పార్టీ. ఓసిలకే ఈడబ్ల్యూఎస్ అన్నప్పుడు ఓపెన్ కేటగిరీ 50శాతంలో నుంచే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు10శాతం తీయాలి. కానీ మొత్తం 100% లో 10శాతం తీయడం అంటే అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలా పోస్టులని లాగేసుకుని ఓసి లకు ఇచ్చినట్లు కాదా? ఈ మధ్యనే ఈ విషయం పై మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎస్సీ, ఎస్టి, బీసీలకు ఒక నిబంధన, అగ్ర వర్గ కులాలకు ఒక నిబంధనా? ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్సీలకు రెండు లక్షల ఆదాయం, ఎస్టీలకు రెండులక్షల ఆదాయం, బీసీలకు 3 లక్షల ఆదాయం ఉండేట్లు మాత్రమే ఆదాయం సర్టిఫికెట్స్ ఉండాలంటారు. అప్పుడే ఆయా సర్టిఫికేట్లు చెల్లుబాటు అవుతాయంటారు. అగ్రవర్ణ కులాలకు మాత్రం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ కోసం ఎనిమిది లక్షల ఆదాయం వరకు అనుమతించారు. ఇది ఏ న్యాయ సూత్రాల ప్రకారం సమంజసం.ఇది ఆర్టికల్ 14 కు విరుద్ధం కాదా? దొంగ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అమలు చేసినప్పటి నుంచి నేటి వరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్ టికెట్లు జారీ చేశారా లేదా అని నిగ్గ తేల్చాలి. అక్రమంగా సర్టిఫికెట్లు పొందిన వారిని ఉద్యోగం నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. ఆ సర్టిఫికెట్లు జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి. ఆయా స్థానాల్లోఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి.

### నష్టాన్ని ఎలా నివారించాలి?

బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే రెండు మార్గాలు ఉన్నాయి. 1.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి, లేదా 1 శాతానికి తగ్గించాలి. లేదా 2.బీసీ రిజర్వేషన్లను పెంచాలి. పై రెండు మార్గాల్లో ఒకదానికంటే రెండవది ఉత్తమం. దాని ద్వారా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉంటాయి, బీసీ రిజర్వేషన్లను పెంచడం ద్వారా రిజర్వేషన్ల ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేసినట్లు అవుతుంది. అప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలును నిలిపి చేయాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు లేని పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలి.

# మహబూబాబాద్ పార్లమెంట్ లో పలు రైళ్ల హాల్టింగ్ జర్నలిస్టు పాస్ పునరుద్ధరణ చేయాలి

## మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

మానుకోట జిల్లా / సికింద్రాబాద్(గౌతమ్ న్యూస్): సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి - సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు ఎంపీలు రఘురాం రెడ్డి, కడియం కావ్య మరియు ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ



బలరాం నాయక్ రైళ్ల హాల్టింగ్, కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఇజ్జాత్ పాస్ మరియు జర్నలిస్టు పాస్ లను, అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ ని



సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తో మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం-రప్తి సాగర్, గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్, ఏపీ ఏసీ ఎక్స్ప్రెస్, వందే భారత్ ఎక్స్ప్రెస్, కేసముద్రం రైల్వే స్టేషన్ గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్), కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, సాయినగర్ షిర్డీ, సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అను గునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్, ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు. రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు. నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, శాతవాహణ ఎక్స్ప్రెస్, చార్మినార్ ఎక్స్ప్రెస్, నవజీవన్ ఎక్స్ప్రెస్, షిరిడి ఎక్స్ప్రెస్, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు. తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. డోర్నకల్ రైల్వేస్టేషన్లో పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, కోణార్క్ ఎక్స్ప్రెస్, నాగర్సోల్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 352వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా , కాజీపేట మండలం , డీజిల్ కాలనీకి చెందిన " వల్లాల శ్రీలత ( ఏ.యన్.యం హెల్త్ డిపార్ట్మెంట్ ) - ముకుందం " పెళ్లిరోజు రోజు సందర్భంగా వల్లాల సుజాత - యాదగిరి దంపతుల సహకారంతో ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారులకు 352వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లాల సుజాత - యాదగిరి , వల్లాల ముకుందం - శ్రీలత , వల్లాల సాత్విక్ , వల్లాల అనురూప్ , గజ్జెల సుహాస్నీ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



పెద్దపల్లి (గౌతమ్ న్యూస్): పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా గురువారం మంథని పోలీస్ స్టేషన్ యందు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏసీపి మడత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 303 తుపాకి నుండి ఎల్ ఏం జి గన్ వరకు నైట్ విజన్ కమ్యూనికేషన్,మొదలగు వాటిని ఎలా ఉపయోగిస్తా రో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం లు ఈ నెల 21నుండి సంస్కరణ దినములు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించాడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, తోపాటు పోలీసు సిబ్బంది, విద్యార్థి విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

### పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేసిన జగదీష్ రెడ్డి..




సూర్యాపేట(గౌతమ్ న్యూస్): పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ ఆయన కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. వరదల్లో పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తి కి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 475 రూపాయలు బోనస్ ను కూడా ఇప్పించాలన్నారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి10 నుంచి 12 కింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు కింటాలుకూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి శిక్షణ కై దరఖాస్తులు ఆహ్వానం



నర్సంపేట(గౌతమ్ న్యూస్): నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) మరియు కార్మీక సంక్షేమ మండలి శాఖ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ మరియు ఉద్యోగము కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లాలు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ తీసుకొనే అభ్యర్థులు 18 సంబీలు నుండి 35 సంబీలు వయస్సు కలిగిన యువకులకు 3నెలలు పాటు ఉచిత శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్ తెలంగాణ రాష్ట్రంచే గుర్తింపు పొందిన నిర్మాణ కంపెనీలలో ఉద్యోగం 100 శాతం ఇవ్వబడుతుంది, శిక్షణ కాలంలో అభ్యర్థికి మధ్యాహ్న భోజనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్, స్టేషనరీ, శిక్షణ కోర్సుకు సంబంధించిన ప్రాక్టికల్ మెటీరియల్ ఇస్తామని తెలిపారు, ప్లంబింగ్ అండ్ శానిటేషన్ మరియు లాండ్ సర్వేయర్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడును. విద్యార్హతలు ఎస్ ఎస్ సి పాస్ మరియు ఆ పైన ఉండాలన్నారు, దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:- 1),అభ్యర్థి స్టడీ సర్టిఫికెట్ జీరాక్స్ 2),ఆధార్ కార్డు కిరాక్స్ 3),కులం సర్టిఫికెట్ 4),పాస్ పోర్ట్ సైజు ఫోటోలు-5, మరియు తల్లి లేదా తండ్రివి కావలసినవి:- 1),లేబర్ కార్డు 2), ఆధార్ కార్డు 3),ఈ - కార్డు 4),రేషన్ కార్డు మొదలగునవి తీసుకొని 28 అక్టోబరు 2024 లోపు ట్రైనింగ్ ఇన్చార్జి జి.లక్ష్మణ్ రావు సెల్ నెంబర్: 9989615161 లో సంప్రదించగలరు. ట్రైనింగ్ సెంటర్ గవర్నమెంట్ వెటర్నేటి హాస్పిటల్ క్యాంపస్, ద్వారకపేట్ రోడ్, నర్సంపేట నందు ఉంటుందన్నారు.

## నర్సంపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ కు కొత్త శోభ





వరంగల్(గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట రోడ్ లో నూతనంగా ప్రెస్ క్లబ్ పేరుమీద నిర్మించిన నూతన భవనం ప్రారంభించకపోయిన, ఈ మధ్యకాలంలో ప్రభుత్వ కార్యాలయానికి భవనాన్ని కేటాయించబోతున్నారనే ఊహాగాణాలు వినిపించాయి. వాటిని పటాపంచలు చేస్తూ అధికారులు, రాజకీయ నేతల సహకారంతో గురువారం డివిజన్ ప్రెస్ క్లబ్ అని బోర్డు రాయించిన జర్నలిస్టులు. నేటి నుండి అపోహాలను పటాపంచలు చేస్తూ నూతన భవనం ప్రెస్ క్లబ్ గా కొనసాగనుంది. అధికారికంగా ప్రారంభించకపోయినా జర్నలిస్టులు ఆ భవనాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో డివిజన్ ప్రెస్ క్లబ్ భవనంగా రాయించడం జరిగింది. ఈ భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ బిల్లులు పెండింగ్ ఉండగా, భవన నిర్మాణం పూర్తి కాలేదు. భవన నిర్మాణం పూర్తి చేసి కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించి ప్రెస్ క్లబ్ పేరుమీద జర్నలిస్టులకు అప్పజెప్పాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని జర్నలిస్టులు కోరుతున్నారు. ఏదేమైనప్పటికీ ప్రెస్ క్లబ్ పేరిట భవనం రాయడం చాలా సంతోషకరమని డివిజన్ జర్నలిస్టులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



సహకరించిన నర్సంపేట ప్రజాప్రతినిధిలకు,వివిధ రాజకీయ చైర్మన్లకు,పుర ప్రముఖులకు, రాజకీయ నాయకులకు , అధికారులకు అనధికారులకు, ప్రతి మంచి హృదయ వ్యక్తులకు.. జర్నలిస్టుల తరపున అందరికీ పేరుపేరునా హృదయపూర్వక వందనాలు తెలిపారు.

# ఇతరుల మాట వింటేనే..



ఏ ఒక్కరి అభిప్రాయం వేరొకరి అభిప్రాయంతో అచ్చంగా కలవదు. ఎవరి ఆశయాలు వారివి. ఎవరి ఆలోచనలు వారివి. ఎవరి అభిరుచులు వారివి. ఎవరి అలవాట్లు వారివి. చర్చల ద్వారా గాని, పరిస్థితుల ప్రభావంగా గాని, మరే ఇతర కారణాల వలన గాని మనుషుల్లో సమభావన సాధ్యమయ్యే అవకాశాలుంటాయి. అందుకేనేమో "పుట్టెకొక బుద్ధి జిహ్వాకొకరుచి" అన్నారు పెద్దలు. మాటల విషయంలోనూ అంతే మరి! ఇతరుల తప్పులను వెతికి చూపించు వారొకరైతే, అస్తమానం పొగడ్తల్లో ముంచెత్తి ఆనంద పరవశులయ్యే వారింకొందరు, పురాణేతిహాసాలను వల్లెవేయు ప్రవచన కర్తలు మరికొందరు. ఎంచుకున్న వృత్తిలో పైకెదగాలని అభిషించడం ప్రతి మనిషికి గల సహజ గుణం. కాకపోతే, ఇతరుల మాట నేనెందుకు వినాలి అని భావించే వ్యక్తి అక్కడే నిలబడి పోవాల్సి వస్తుంది. పరిణతిని ప్రదర్శించగలిగినవాడు మాత్రం అభ్యున్నతి మెట్లెక్కుతూ పైకెదుగుతూ వెళుతుంటాడు. అందరి మాటలను విని విశ్లేషించుకొనుటలోనున్న కిటుకు అంత గొప్పదైనప్పుడు దాని గురించి మరింత తెలుసుకోవడం ఎంతైనా అవసరం. సామాజిక జీవన గమనంలో ఎదుటివారి అభిప్రాయాలు వినడం లేదా మన అభిప్రాయాలను వినిపించడం అనునది ఒక అనివార్యమైన మరియు కళాత్మక ప్రక్రియ. ప్రధానంగా వినడం, శ్రద్ధగా వినడం లేదా చెవి ఒగ్గి వినడంలో వ్యక్తి యొక్క శ్రద్ధాసక్తులను బట్టి క్రియాశూన్యత శ్రవణం, ఐచ్చిక శ్రవణం, శ్రద్ధాళువుగా శ్రవణం, చింతనా శీలతగల శ్రవణం అను నాలుగు విభజనలుగా అర్థం చేసుకొనవచ్చును.

### శ్రద్ధగా వినడం వలన..

శ్రద్ధతో వినడం, ఏకాగ్రతను ప్రదర్శించడం వలన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడగలదు. అందువలన స్వీయ శ్రవణ క్రియకు అలవాటు పడిన వారికి అదొక భగవదనుగ్రహ గుణంగా ఎంచబడుతుంది. అటువంటి సద్గుణాన్ని నిజ ప్రవర్తనగా ప్రదర్శించగలిగిన వారు ఎదుటి వారిని తమ చర్యల పట్ల ఆకర్షింపజేయుటలో సూదంటు రాయిలాగా మారతారు. ప్రజానీకానికి ప్రీతి పాత్రులవడం మూలంగా ప్రతి సమస్యకు ప్రభావపూరిత పరిష్కారాన్ని అందించడంతో పరిపాలనా వ్యవస్థ సరళీకృత మవుతుంది. ఆ విషయంలో పోలీసు పర్యవేక్షణాధికారుల వ్యవహారశైలి కడు ప్రశంసనీయం. క్షేత్రస్థాయి పోలీసు అధికారులు శ్రవణ శైలి అప్పుడప్పుడు వివిధ కారణాల మూలంగా వివాదాస్పదంగా మారుతుంది. అందువల్లనే పోలీసు శాఖ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణార్థులను శ్రద్ధగా వినుటకు ప్రోత్సహించడం జరుగుతుంది. శ్రద్ధగా విన్నవ్యక్తి లోతుగా ఆలోచిస్తాడు. సందేహ నివృత్తికై ప్రశ్నలు వేయనారంభిస్తాడు. తద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కార్యదక్షతపై పట్టును సాధించుకొనగలుగుతాడు. శ్రద్ధతో వినడం వలన భూత కాల వర్తమాన కాలాల్లోగల సామాజిక పోకడలను, మేధావుల సందేశాలను ఆకళింపు జేసుకొని లోతుగా అధ్యయనం చేయడానికి వీలు పడుతుంది. అలా జరిగినప్పుడు వ్యక్తి వికాసం సాధ్యపడగలదు. అలాంటి పరిణతిని పెంపొందించుకున్న పోలీసు అధికారి సమాజంలో చోటు చేసుకున్న, చోటుచేసుకుంటున్న సంఘటనలను నిజరూపంలో దర్శించగలుగుతాడు. పోలీసు అధికారి చట్టపరంగా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, రాగల అసాంఘిక లేదా నేరపూరితమైన పరిస్థితులను అంచనా వేసి నివారణోపాయాలను రచించి సామాజిక భద్రత బాధ్యతల నిర్వహణలో కలికితురాయిగా నిలువగలుగుతాడు. ఎన్నో ఉన్నతమైన స్థానాలను అధిరోహించగలగుతాడు.

### ఇందుకు ఉదాహరణలు..

బోధనాంశాల రూపంలో తెలుసుకున్న పై విషయాలను క్రియారూపంలోనూ చూడవచ్చును. ఒక కోర్టును నడిపించే న్యాయాధీశుని శైలి నుండి నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉంటాయి. కోర్టు వారి ముందున్న వివాదానికి సంబంధించిన కేసులో తీర్పును వినిపించుటకు ముందు వాది, ప్రతివాదులకు తమ తమ వాదనలన వినిపించుటకు అవకాశాన్ని ప్రసాదించి, వారు మాత్రం కడు ఓపికతో వింటుంటారు. వాదనల్లో చట్టబద్ధత ఏమేరకుందను విషయాన్ని తరచి చూచుకుంటారు. వారి కొలమానం చట్టబద్ధతతో ముడిపడి ఉంటుంది. ఇరుపక్షాల వాదనల్లోని యుక్తాయుక్తాలను పరిశీలించి, విశ్లేషించి తమ తీర్పును వినిపిస్తుంటారు. అలాగే న్యాయవాది తన క్లయింట్ తెలుపుతున్న కథనాన్ని శ్రద్ధగా వినకుండినచో, ఒక వైద్యుడి చెంతకు వచ్చిన రోగి శ్రవణానికి ప్రాధాన్యత నివ్వకుండినచో వారి వృత్తిలో ఎదగటం కష్టమగును.

### పోలీసుకు ఉండవలసిన ప్రాథమిక లక్షణం!

అందరూ వింటూ కూర్చుంటే జాతి నిర్మాణం, మనుగడ సాధ్యపడదు. కొందరు మాట్లాడుతూనే ఉండాలి. విద్యాశాఖలో ఉపాధ్యాయుడు కేంద్ర బిందువు. అతను బోధించే పాఠశాలలో చేరిన విద్యార్థులు శ్రద్ధగా వినడం మూలంగా గుణవంతులు, శీలవంతులు, సత్యవాక్పాలకులు, విద్యావంతులు, భావి భారత నేతలుగా, పలు విషయాలలో నిష్ణాతులుగా, మేధావులుగా, మంచి పాలకులుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయడం జరుగుతున్నది. అలాంటి గుంపు నుండి పోలీసు అధికారులుగా ఎదిగిన వారు అహర్నిశలు శ్రమిస్తూ పౌరుల ధన, మాన, ప్రాణ రక్షణకై అనిర్వచనీయమైన సేవలందిస్తున్నారు. ఆ విషయంలో వారు ప్రదర్శిస్తున్న అంకిత భావం కడు శ్లాఘనీయమైనవి. జన సామాన్యుల గుర్తింపును పొందాలన్నా, రాజ్యాంగభిలషణీయమైన బాధ్యతల నిర్వహణను ప్రదర్శించాలన్నా ప్రతి పోలీసు అధికారి కుండవలసిన ప్రాథమిక లక్షణం శ్రద్ధగా వినడం. ఆ తదుపరి అతని ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల ద్వారా మాత్రమే బహిర్గతింపబడాలి. తద్వారా పోలీసు అధికారి వృత్తి నిపుణత, పోలీసు శాఖ సమర్థత ద్యోతక మవుతుంది. పోలీసు శాఖ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాభీష్టం మేరకు తన విశ్వసనీయతను ప్రదర్శించుకున్నట్లవుతుంది.

# డ్రోన్ పనితీరు భళా.. తెస్తుంది కాసుల కళ


వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో డ్రోన్ ఇంజినీరింగ్ మరింత అధునాతనంగా, విస్తృతంగా మారడంతో, ఈ మానవరహిత ఎగిరే యంత్రాలు 21వ శతాబ్దపు సాంకేతిక వినియోగంలో అంతర్భాగంగా మారాయి. డ్రోన్ చిన్న, పైలట్ లేని విమానం లాంటిది. దీనిని అధికారికంగా మానవరహిత వైమానిక వాహనం అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే, ఇది ఎగిరే రోబోట్, దీనిని దూరం నుండి నియంత్రించవచ్చు. వీటిని నావిగేట్ చేయడానికి ప్రత్యేక సెన్సార్లను కలిగి ఉంటాయి. ప్రారంభంలో, సైన్యం ప్రధానంగా లక్ష్య సాధన, సమాచారాన్ని సేకరించడం వంటి వాటి కోసం డ్రోన్‌లను ఉపయోగించింది. వివిధ రకాల డ్రోన్‌లు ఉన్నాయి, ప్రతి ఒక్కటి నిర్దిష్ట ప్రయోజనాల కోసం రూపొందించబడ్డాయి. ఏరియల్ ఫోటోగ్రఫీ, ఎక్స్‌ప్రెస్ షిప్పింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్షన్‌లు, క్రాప్ మానిటరింగ్, కార్గో ట్రాన్స్‌పోర్ట్, లా ఎన్‌ఫోర్స్ మెంట్, వాతావరణ అంచనా వంటి రంగాలు డ్రోన్‌ల వినియోగం విరివిగా వుంది. నిర్మాణ రంగంలో కమర్షియల్ డ్రోన్స్ మెత్తం మార్కెట్‌లో 40% వాటాని ఆక్రమించుకున్నాయి.

### ఫ్యూచర్ గేమ్ చేంజర్...

ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ప్రత్యేక హబ్ ఏర్పాటుతో తయారీ పరిశ్రమలు, డ్రోన్ టెస్టింగ్ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. అమరావతి డ్రోన్ సదస్సులో స్ట్రాటజిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ బిల్డింగ్ ఏపీ డ్రోన్ ఎకో సిస్టంపై కీలక పత్రంలో ఈ విషయాలను తేటతెల్లం చేస్తోంది. శిక్షణ, సర్టిఫికేషన్, అసెంబ్లింగ్ యూనిట్లు, రిపేర్లు, నిర్వహణ సేవలు, ఎకోసిస్టం అభివృద్ధి చెందుతుంది. ఈ సదుపాయాలతో అంకుర పరిశ్రమలు పెరుగుతాయి ఆంధ్రప్రదేశ్‌లో డ్రోన్ సంబంధిత వ్యాపారాలకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానంలో ప్రభుత్వం అందిచటానికి విధి విధానాలను రూపొందిస్తోంది.

### ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ఏర్పాటు..

దగ్గరలో ఉన్న కర్నూలు విమానాశ్రయంలోని రన్‌వేను డ్రోన్ల పరిశీలనకు వినియోగించుకోవచ్చు. డ్రోన్ తయారీ పరిశ్రమలకు అవసరమైన అనుబంధ కంపెనీల ఏర్పాటుకు పది వేల ఎకరాల వరకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్- బెంగళూరు నగరాలకు దగ్గరగానూ ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు



అనుమతులన్నీ ప్రభుత్వమే సమకూర్చుతుంది. ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించడం వల్ల డీజీసీఏ అనుమతులు అక్కర్లేదు. ఏపీలో ఇతర ప్రాంతాల్లోనూ డ్రోన్ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులివ్వనున్నారు. అయితే అవసరమైన డీజీసీఏ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతులు, ఇతర లైసెన్సులు వారే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. డ్రోన్ల రంగంలో మన దేశ వాటా కేవలం 3 శాతం దీన్ని కనీసం 20 శాతానికి పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఇందులో రానున్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వ విధానాలు రూపొందిస్తోంది.

### ఐదేళ్లలో రూ.6000ల కోట్ల లక్ష్యం


డ్రోన్ల వినియోగానికి విస్తృత అవకాశాలున్న మ్యాపింగ్, సర్వే, వ్యవసాయం, ఫొటోగ్రఫీ, తనిఖీలు, నిఘా రంగాలను కీలకంగా భావిస్తోంది 'విభిన్న రంగాలు, ప్రభుత్వ శాఖల్లో డ్రోన్ల వినియోగం, ప్రోత్సాహకాలు, కృత్రిమ మేధతో అనుసంధానం, తయారీ రంగాన్ని ప్రోత్సహించే వాణిజ్య విధానం వంటివి అందుబాటులోకి తేవడం. తద్వారా డ్రోన్ అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించాలని యోచి స్తోంది. ఏపీలో డ్రోన్ల రంగం ద్వారా ఐదేళ్లలో ఆరువేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ రంగం లో వెయ్యి కోట్ల పెట్టుబడులు, 12,500 మందికి ఉపాధి కల్పించేలా ముసాయిదా డ్రోన్ పాలసీని ప్రకటించింది. వివిధ రంగాలలో డ్రోన్ వినియోగం వల్ల ఆనేక అంకుర సంస్థలు వీటిని తయారు చేయడానికి ముందుకు వస్తున్నాయి వాటికి కావల్సిన సాంకేతిక పరిజ్ఞానం రూపకల్పన విడిభాగాల తయారీ నిర్వహణ వంటి కార్యకలాపాల ద్వారా అంకుర సంస్థలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. దీని ద్వారా ఉపాధి కల్పన కలుగుతోంది. వివిధ పరిశ్రమలలో డ్రోన్‌ల వినియోగం వల్ల సామర్థ్యాలు మెరుగుపడటమే కాకుండా పెట్టుబడి పెరుగుదల నూతన ఆవిష్కరణకు దోహదపడుతున్నాయి.

### డ్రోన్ వినియోగం పెరిగింది!

వ్యవసాయ రంగంలో, డ్రోన్ల ఉపయోగం ఖచ్చితమైన వ్యవసాయానికి అమూల్యమైన సాధనాలుగా మారాయి. పంట పర్యవేక్షణ, నేల విశ్లేషణ కోసం వీటిని విస్తృతంగా ఉపయోగిస్తారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం వ్యవసాయ నిర్వహణ మెరుగుపడింది. రైతులు నిర్ణయాలు తీసుకోవడానికి, నీటిపారుదల పద్ధతులను మెరుగు పరుచుకోవడానికి, సామూహిక సత్యరక్షణ చర్యలకు రైతులు తాజా డ్రోన్ సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారు, మరింత స్థిరమైన, సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతులకు డ్రోన్‌లు దోహదపడుతున్నాయి. ఇంధన రంగం, ముఖ్యంగా చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు, వాణిజ్య డ్రోన్ వినియోగంలో గణనీయమైన పెరుగుదలను సాధించింది. ముఖ్యంగా ఆఫ్‌షోర్ విండ్ టర్బైన్‌లు లేదా రిమోట్ పైప్‌లైన్‌ల వంటి కష్టతరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల తనిఖీ కోసం డ్రోన్‌లు ఉపయోగించబడతాయి.

# ఆధార్ తరహాలో.. విద్యార్థులకు అపార్






హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతోంది. విద్యార్థులకు ఓ ప్రత్యేక గుర్తింపు కార్డును తెచ్చేందుకు తాజాగా నిర్ణయించింది. అందరికీ ఆధార్ తరహాలో ఓ కార్డు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. దాని పేరే.. 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమి అకౌంట్ రిజిస్ట్రీ). ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు విద్యాలయాల వారీగా వివరాలను వేర్వేరుగా నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం అమలులో ఉంది. దీనికి బదులుగా 'వన్ నేషన్-వన్ స్టూడెంట్' లక్ష్యంతో అన్ని రకాల విద్యాసంస్థల్లోనూ కేజీ నుంచి పీజీ వరకు ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డును జారీ చేయడమే నూతన విధానం. 12 సంఖ్యలతో మంజూరు చేయనున్న 'అపార్' ఐడీలో విద్యార్థుల సమగ్ర వివరాలను పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో పూర్తి వివరాల నమోదుకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ అన్ని జిల్లాల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని 'యూ-డైస్ ప్లస్ (డిస్ట్రిక్ట్ ఇన్ఫరేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్)'లో నమోదు చేశారు. ఒక్కో విద్యార్థికి ఒక 'పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్'(పెన్)ను కేటాయించారు. యూడైస్ ప్లస్ ఆధారంగా అపార్ కార్డులు అందించేలా డీఈవోల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.

### ప్రత్యేకత ఇదీ..

ఈ కార్డులో భాగంగా విద్యార్థులు సాధించిన విజయాలు, మార్కుల వివరాలు, మెమోలు, ఉపకార వేతనాలు, నైపుణ్యాలను సంక్షిప్తంగా నమోదు చేస్తారు.ఇది ఒక విద్యార్థి జీవిత కాల గుర్తింపు కార్డుగా పరిగణిస్తారు. ఆధార్‌తో అనుసంధానిస్తారు.ఎప్పుడు అవసరమైనా విద్యార్థుల సమగ్ర వివరాల ఒకే గొడుగు కింద, అధీకృతంగా లభిస్తాయి. దీనివల్ల కోర్సుల్లో ప్రవేశాలు పొందే సమయంలో పదే పదే ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు.

కార్డ్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సరిపోతుంది.ప్రవేశ పరీక్షలకు సంబంధించి పూర్తి వివరాలకు బదులు 12 అంకెల సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుంది.కాకపోతే కార్డు జారీ చేసే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలి.ప్రతి ఒక్కరూ దీన్ని తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలి. 'అపార్'కార్డు ప్రాముఖ్యతపై విద్యాలయాల్లో ఈ నెల 19న నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విశదపరిచాం. పాఠశాలల యాజమాన్యాలకు ముఖ్య సూచనలు తెలియజేశాం.ప్రతి విద్యార్థి సమగ్ర సమాచారం ఒక్క క్లిక్‌కు అందుబాటులో ఉంటుంది.